


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 362 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 18 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-

## డబుల్ ఇంజన్ సర్కారు..
# డబుల్ డిజిట్ గ్రోత్

- పరిశ్రమల అభివృద్ధికి ఇదే సరైన సమయం
- దేశాన్ని పటిష్ఠ నాయకత్వం నడిపిస్తోంది
- జీసీసీలకు ప్రపంచ కేంద్రంగా భారత్
- ఏపీలో పరిశ్రమలకు సత్వర అనుమతులు
- లాజిస్టిక్ సౌకర్యాల పెంపుపై ప్రత్యేక ఫోకస్
- ఆగస్టుకల్లా భోగాపురం విమానాశ్రయం రెడీ
- గంటలో గమ్యం చేరేలా విమానాశ్రయాలు
- సీఐఐ జీసీసీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం
- జీసీసీలు అంటే గుర్తొచ్చేది భారతీయులే
- అవి బ్యాక్ ఆఫీసులు కాదు.. ఫ్యూచర్‌రెడీ సెక్టార్
- వీటి అభివృద్ధికి ఏపీ అనుకూలం: నిర్మల




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సరైన నాయకత్వం దేశాన్ని నడిపిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్ల డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైందని చెప్పారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు భారత్ ప్రపంచ కేంద్రంగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నేతృత్వంలో విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ హెూటల్‌లో బుధవారం నిర్వహించిన జీసీసీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ప్రధాని మోదీ దేశానికి గొప్ప ఆస్తి అని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులను గుర్తించడమే కాకుండా గౌరవిస్తున్నారని అన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ సాధించే వారిలో ప్రపంచంలో భారతీయులే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో భారతదేశం ఆర్థికంగా మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీకి ప్రధాన ఆర్థిక వనరుగా వేయి కి.మీ. కోస్తా తీరం ఉందన్నారు. రాష్ట్ర విభజన తరువాత వచ్చిన ఇబ్బందులను అధిగమించినా, గత వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్రం చాలా అవకాశాలను - మిగతా2లో



## మరింత ఉత్సాహంతో
# పనిచేస్తా..

- 'జనశక్తి'కి కృతజ్ఞతలు: ప్రధాని మోదీ
- 'వికసిత్ భారత్' కలను సాకారం చేసే దిశగా మరింత ఉత్సాహం, అంకితభావంతో పనిచేయాలి
- మెరుగైన భారత నిర్మాణం కోసం మనమంతా కలిసి చేస్తున్న పనులకు దీవెనగా భావిస్తున్నాను
- మరోవైపు.. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు
- దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది.

6



## మార్పు అవసరమే.. అసాధ్యమేమీ కాదు..

- రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన జరగాలి
- మార్పు జరుగుతుందన్న నమ్మకం ఉంది
- 'ప్యూ' సర్వేలో భారతీయుల మనోగతం
- 2025 జనవరి 8 – ఏప్రిల్ 26 మధ్య 'ప్యూ' సర్వే
- సర్వే కోసం 28,333 మంది అభిప్రాయాలు

6




## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్

## పేదలు, మధ్యతరగతి మేలు కోసం జీఎస్టీ 2.0

- ఆత్మనిర్భర్ భారత్‌కు ఇదో పెద్ద ఊతం
- నవరాత్రుల నుంచి ప్రజలకు పన్నుల ఉపశమనం
- విశాఖలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్


వివరాలు 6లో..



## బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.

6




6



## అమరావతి అసైన్డ్ రైతులకు
# శుభవార్త

- ల్యాండ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో ఆ పదం తొలగింపు
- ఇకపై పట్టా భూమిగా పేర్కొనాలని ప్రభుత్వ ఉత్తర్వులు
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో తొలగిన కష్టాలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాజధాని అమరావతికి భూమిలిచ్చిన రైతులకు భారీ ఊరట లభించింది. ల్యాండ్ పూలింగ్ విధానంలో సీఆర్డీఏకు భూములిచ్చిన రైతులు, భూ యజమానుల 'అసైన్డ్' కష్టాలు తొలగిపోయాయి. అసైన్డ్ భూములను రాజధానికి ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్‌ల ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' అని ఉంటుంది. దీనివల్ల తమ భూములకు సరైన ధర రావడం లేదని, తక్కువ రేట్లకు విక్రయించుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. దీనిపై ఎప్పటి నుంచో రైతులు తమ ఆవేదనను - మిగతా2లో

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- 6 ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులు
- 20కి పైగా అంశాలపై చర్చకు తెదేపా ప్రతిపాదన?
- శాసనసభకు దూరంగా వైకాపా
- మండలికి హాజరవ్వాలని నిర్ణయం
- బిల్లులపై చర్చించేందుకు నేడు మంత్రిమండలి భేటీ




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

అసెంబ్లీ సమావేశాలు గురువారం ప్రారంభం కానున్నాయి. వారం లేదా పది రోజులు సమావేశాలను నిర్వహించే అవకాశం ఉంది. ఇటీవలే సూపర్‌సిక్స్– సూపర్‌హిట్ సంబరాన్ని నిర్వహించిన ఉత్సాహంతో సమావేశాలకు కూటమి సన్నద్ధమవుతుండగా.. వైకాపా మాత్రం గతంలో లాగే తమ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు ప్రతిపక్ష నేత హెూదా ఇస్తేనే సభకు హాజరు కావాలన్న వైఖరితో ఉంది.

**ఆర్డినెన్సుల స్థానంలో బిల్లులు**

ఆరు ఆర్డినెన్సుల స్థానంలో బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. పంచాయతీరాజ్ సవరణ, మున్సిపల్ చట్టాల సవరణ, ఏపీ మోటారు వాహనాల పన్నులు, ఎస్సీ వర్గీకరణ సహా ది ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎట్ ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్–2025 స్థానంలో బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే - మిగతా2లో

# డబుల్ ఇంజన్ సర్కారు.. డబుల్ డిజిట్ గ్రోత్

-మొదటిపేజీ తరువాయి

కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు ఎవరైనా ముందుకువస్తే కేవలం రెండు నుంచి మూడు రోజుల్లోనే గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నామని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**విశాఖకు మెట్రోరైలు ప్రాజెక్టు**

“వచ్చే నెలలోనే విశాఖపట్నానికి గూగుల్ డేటా సెంటర్ వస్తుంది. అదేవిధంగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టులో వచ్చే ఆగస్టు నుంచి కార్యకలాపాలు మొదలవుతాయి. విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టు కూడా వస్తుంది. ఏపీలో విశాఖ బెస్ట్ నగరం. రాష్ట్రంలో ప్రతి 50 కి.మీ.కు ఒక పోర్టు నిర్మిస్తున్నాం. గంట ప్రయాణిస్తే సమీపంలోని నగరానికి చేరుకునేలా ఎక్కడికక్కడే విమానాశ్రయాలు నిర్మించాం.. ఇంకా కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ కంటే మిన్నగా అమరావతిలో మరో విమానాశ్రయం నిర్మిస్తున్నాం. రహదారులు, రైళ్ల కనెక్టివిటీ కూడా పెంచుతున్నాం. అమరావతికి బుల్లెట్ రైలు తీసుకువచ్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. రాష్ట్రంలో లాజిస్టిక్స్ సౌకర్యాల పెంపుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాం. అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నాం. అమరావతి చక్కటి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా మారుతుంది. అంతా అక్కడకి వచ్చి సెటిల్ కావాలి. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నాం. ఆధార్ డేటాతో పథకాల పంపిణీకి మైక్రో ప్లానింగ్ చేస్తున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్ సాయంతో ‘సంజీవిని’ పథకం అమలు చేయబోతున్నాం. ప్రతి పౌరుడి ఆరోగ్య రికార్డ్ ప్రభుత్వం వద్ద ఉంటుంది. రియల్ టైమ్ డేటాతో పరిపాలన సాగుతోంది. వాట్సాప్ ద్వారా 725 సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. ‘ఒక కుటుంబం.. ఒక ఉద్యోగం నినాదం’ నుంచి ‘ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త’కు మారాం. ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదగాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆలోచనలకు రూపం ఇస్తాం” అని సీఎం చెప్పారు. మహిళలకు భద్రత కల్పించే నగరాల్లో విశాఖపట్నం మొదటి స్థానాన్ని పొందిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు.

**పెట్టుబడులపై ఫ్రాన్స్ బృందంతో సీఎం చర్చలు**

ఫ్రాన్స్‌కు చెందిన ప్రతినిధులతో చంద్రబాబు విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ కౌన్సిల్ జనరల్ మార్క్‌లేమి బృందంతో పెట్టుబడులపై సీఎం చర్చించారు. ఏపీలో కీలక రంగాలైన ఏరోస్పేస్, రక్షణ, పునరుత్పాదక ఇంధన, పోర్టులు, మారీటైమ్ లాజిస్టిక్స్, ఉన్నత విద్య, కోల్డ్ చెయిన్, లైఫ్-సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాలతో పాటు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

**సొంత భూమిలోనూ ఐటీ పార్కులకు అనుమతి**

రాష్ట్ర ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్ రాష్ట్రంలో ఎవరైనా వారి సొంత భూమిలో ఐటీ పార్కు ఏర్పాటు చేయడానికి ముందుకువస్తే ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తెలిపారు. జీసీసీ బిజినెస్ సమ్మిట్‌లోని చర్చా కార్యక్రమంలో ఆ యన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ, సొంత భూముల్లో ఐటీ పార్కుల ఏర్పాటును స్వాగతిస్తామన్నారు. కొంత ప్రైవేటు భూమి ఉండి, పక్కన ప్రభుత్వ భూమి కూడా అవసరమైతే దానిని కూడా సమకూరుస్తామన్నారు. జీసీసీలకు అవసరమైన పూర్తి సహకారం ఇస్తామన్నారు. జీసీసీ నిర్వాహకులు మాట్లాడుతూ, ఎయిర్ కార్గో ద్వారా రాష్ట్రంలోకి ఎలక్ట్రానిక్స్‌ను దిగుమతి చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

# పేదలు, మధ్యతరగతి మేలు కోసం జీఎస్టీ 2.0

విశాఖపట్నం-మధురవాడ

‘ఆత్మనిర్భర్ భారత్‌కు నెక్స్ట్ జెన్ జీఎస్టీ 2.0 ఒక పెద్ద ఊతం. పన్నుల ఉపశమనంతో రూ.2 లక్షల కోట్ల డబ్బు జనం వద్ద ఉంటుంది. ఎన్నో పథకాల ద్వారా అందే ప్రయోజనం కంటే.. మూడు, నాలుగు రెట్ల మేలు ప్రజలకు ఒనగూరుతుంది. జీఎస్టీ స్ఫూర్తిని మనం అందిపుచ్చుకున్నాం. దేశంలో ఇదొక విప్లవం’ అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ‘నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ రిఫార్మ్స్’ పేరుతో విశాఖ మధురవాడ ఏ1 కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ‘ఔట్ రీచ్ ఇంటరాక్షన్’ సమావేశంలో ఆమె పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలను ఈ నెల 22 నుంచి అమలు చేస్తున్నామన్నారు. దేవీ నవరాత్రుల ఆరంభం నుంచి ప్రజలకు పన్నుల ఉపశమనం అందుతుందన్నారు. జీఎస్టీ ప్రకటన వచ్చిన వెంటనే.. వినియోగదారులకు పన్ను రిలీఫ్ ఇస్తామంటూ చాలా కంపెనీలు ముందుకొచ్చాయని వివరించారు. 99 శాతానికిపైగా వస్తువులు 5% పన్ను పరిధిలోకి ‘పేద, మధ్య తరగతి ప్రజల అవసరాలు, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లను దృష్టిలో పెట్టుకుని ఐదు దశలుగా వడపోసి జీఎస్టీ 2.0 తయారు చేశాం. నాలుగు శ్లాబుల్లో రెండే(5, 18 శాతం) ఉండేలా చూశాం. 12 శాతం పన్ను ఉన్న వాటిలో 99శాతానికి పైగా వస్తువులను 5 శాతం శ్లాబ్‌కు తీసుకొచ్చాం. 28 శాతం చెల్లిస్తున్న 90 శాతానికి పైగా వస్తువులను 18 శాతం శ్లాబులోకి తీసుకొచ్చాం. ఒక దేశం.. ఒక పన్ను.. ఒక విజన్ లక్ష్యంతో జీఎస్టీ కౌన్సిల్ ఏర్పాటుచేశాం. రెన్యువబుల్ ఎనర్జీ, చిన్నతరహా పరిశ్రమలకు ఒక ప్రొడక్టివిటీ లింక్ ఇన్సెంటివ్(పీఎల్ఐ) ఇస్తున్నాం. నెక్స్ట్ జెన్ జీఎస్టీతో పది పీఎల్ఐలను ప్రజలకు ఇచ్చినట్లు అవుతుంది. ప్రాసెస్డ్ పాలు, పన్నీర్... 5 శాతం పన్ను నుంచి జీరోకు వచ్చాయి. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ నాప్‌కిన్స్‌పై పన్ను తీసేశాం. వ్యవసాయ ఉత్పత్తులన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాం. రైతులకు ఖర్చులు తగ్గనున్నాయి. సిమెంట్ 18 శాతానికి, సబ్బులు, హెయిర్ ఆయిల్స్ వంటివి 18 శాతం నుంచి 5 శాతానికి వచ్చాయి. వంట సామగ్రి, నెయ్యిలను 12 నుంచి 5 శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగేలా.. కార్లు, ఫ్రిజ్‌లు, ఏసీలపై పన్నును 28 నుంచి 18 శాతానికి తగ్గించాం’ అని నిర్మల వివరించారు.

**రూ.22.08 లక్షల కోట్లకు పెరిగింది**

‘2017కు ముందు 17 రకాల పన్నులు.. వాటిపై 8 సెస్సులు ఉండేవి. 65 లక్షల మంది పన్నులు చెల్లించేవారు. ఈ 8 ఏళ్లలో చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు చేరింది. 2018లో రూ.7.19 లక్షల కోట్లు జీఎస్టీ ఆదాయం రాగా, 2025లో రూ.22.08 లక్షల కోట్లకు పెరిగింది. ఆ నిధులతోనే వందే భారత్ రైళ్లను తీసుకొచ్చాం. కొత్తగా 65కు పైగా హైవేలను నిర్మించాం. విమానాశ్రయాలు రెట్టింపయ్యాయి. రక్షణ రంగంలో ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి. స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు, ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. డయాగ్నోస్టిక్ పరికరాలు, కొన్ని మందులపై పన్నులను బాగా తగ్గించాం. బీమా పథకాలపై సున్నా చేశాం’ అని మంత్రి చెప్పారు.

**వారి మాటలు వింటే బూతులొస్తాయి**

‘యూపీఏ ప్రభుత్వంలో పలు వస్తువులపై 30 శాతం ఉన్న పన్నును మేం 5 శాతానికి తీసుకొచ్చాం. వారి హయాంలో రకరకాల ట్యాక్స్‌లుండేవి. ఆనాడు జీఎస్టీని తీసుకురాలేని వారు, ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తూ మాట్లాడుతున్నారు. వారి మాటలు వింటే నాకు బూతులొస్తాయి. వారికి రాజకీయంగా గట్టి సమాధానం ఇవ్వొచ్చు. కానీ ఇప్పుడు కాదు’ అంటూ నిర్మల వ్యాఖ్యానించారు.

**సమావేశానికి హాజరైన వివిధ రంగాల ప్రతినిధులు**

ఇద్దరు ప్రగతిశీల నేతల నేతృత్వంలో ఐసీయూలో ఉన్న ఏపీకి ఆక్సిజన్ అందించి నడిపిస్తూ.. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేస్తున్న కృషి అద్వితీయమని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ‘అన్ని రాష్ట్రాల నుంచీ జీఎస్టీకి సంబంధించి వచ్చిన విభిన్న ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు వెలువరించారు. ప్రగతిశీల నేతలు మోదీ, చంద్రబాబుల నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం. ఎన్నికల ముందు ధరలు తగ్గించే చర్యలను గత ప్రభుత్వాల్లో చూశాం. ఇప్పుడు దేశ ప్రజల మేలు కోసం జీఎస్టీ సంస్కరణలు చేపట్టడం చూస్తున్నాం’ అని అన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... జీఎస్టీ ద్వారా ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఒనగూరాయన్నారు. సమావేశంలో విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, భాజపా విశాఖ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిప్పర్.. హారర్

**వాహనదారుల పాలిట మృత్యుశకటాలు**
**అధిక లోడు, మితిమీరిన వేగంతో భయోత్పాతం**
**రోడ్లపై అడ్డూ అదుపూ లేకుండా హల్‌చల్**
**చాలా బండ్లు రాజకీయ నాయకుల చేతుల్లోనే**

విజయవాడ

పరిమితికి మించిన లోడు.. మితిమీరిన వేగం.. అడ్డూ అదుపూ లేదన్నట్టుగా రోడ్లపై టిప్పర్లు దూసుకెళ్తున్నాయి. ఇక ఖాళీ బండి అయితే పట్టపగ్గాలుండవు. డ్రైవర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ లేకపోవడం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, మితిమీరిన వేగం కారణంగా టిప్పర్లు మృత్యుశకటాలుగా మారుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎందరో అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలో టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి ఓ కారును ఢీకొట్టడంతో ఏడుగురు మరణించారు. రోడ్డుపై టిప్పర్ కనపడగానే వాహనదారులు, పాదచారులు బెంబేలెత్తిపోయే పరిస్థితి నెలకొంది. టిప్పర్ డ్రైవర్లు అందరూ నిర్లక్ష్యంగా ఉంటారని కాదు కానీ చాలా వరకు రోడ్లపై భయానక వాతావరణం సృష్టిస్తున్నాయు. ఇసుక, మట్టి, గ్రావెల్ వంటి వాటిని తరలించడానికి టిప్పర్లు వాడుతారు. కొండలు, క్వారీల్లోకి వెళ్లి రావాల్సి ఉన్నందున టిప్పర్లకు ఎక్కువ పవర్ ఉంటుంది. లోడు బండ్లు కూడా చాలా వేగంగా వెళ్తాయి. ఖాళీ బండ్లు అయితే ఇక చెప్పనవసరం లేదు. డ్రైవర్లకు ట్రిప్పులను బట్టి డబ్బులు ఇస్తుండటంతో ఎన్ని ఎక్కువ ట్రిప్పులు తోలితే అంత డబ్బు వస్తుందనే ఆశతో మితిమీరిన వేగంతో వెళ్తున్నారు. తమకు దారి ఇవ్వకపోతే ఇతర వాహనదారుల చెవులకు చిల్లులు పెడుతున్నారు. మామూలు రహదారులపై మోటారు సైకిల్‌ను తిప్పినట్టుగా తిప్పేసి ప్రజల ప్రాణాలు తీసేస్తున్నారు. టిప్పర్లు వస్తున్నాయంటే పక్కకు పారిపోయే పరిస్థితి రహదారులపై కనిపిస్తోంది. వాటికి అడ్డుకట్ట వేయాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయి. టిప్పర్ యజమానులకూ కాసులపై ఉన్న ధ్యాస ప్రజల



ప్రాణాలపై ఉండడం లేదు.

**రాష్ట్రంలో 70 వేల టిప్పర్లు**

రాష్ట్రంలో ఉన్న భారీ వాహనాల్లో లారీల తర్వాత టిప్పర్ల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. మొత్తం 70 వేల టిప్పర్లు ఉన్నాయి. ఇవి కాకుండా 4 లక్షల లారీలు ఉన్నాయి. వాటిలో 2.75 లక్షలు నేషనల్ పర్మిట్ ఉన్నవి ఉన్నాయి. లారీలు సరుకు రవాణాకు మాత్రమే వెళుతుంటాయి. మట్టి, ఇసుక, సిమెంట్, కంకర వంటి రవాణాకు టిప్పర్లను ఉపయోగిస్తున్నారు. ఇసుక రీచ్‌లు, గ్రానైట్, గ్రావెల్ క్వారీలు ఉన్న ప్రాంతాల్లో ఈ టిప్పర్ల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతోంది. ఈ టిప్పర్లు ఎక్కువగా ప్రజాప్రతినిధుల చేతుల్లో ఉన్నట్టు తెలుస్తోంది. అధికారంలోకి రాగానే ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో టిప్పర్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నియోజకవర్గాల్లో జరిగే మైనింగ్‌లో కాంట్రాక్ట్‌కు ఇస్తున్నారు. ఇసుక రీచ్‌లు ఉన్న జిల్లాలో ఇసుక తరలింపునకు ఉపయోగిస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో ఇ సుక రీచ్‌లు ఎక్కువగా ఉండడంతో టిప్పర్ల కొనుగోలు పెరుగుతోంది. సాధారణంగా ఆరు చక్రాల టిప్పర్‌కు 12 టన్నులు, 10 చక్రాల వాహనానికి 20 టన్నులు, 12 చక్రాల టిప్పర్‌కు 25 టన్నులు, 14 చక్రాల వాహనానికి 30 టన్నులు, 16 చక్రాల వాహనానికి 35 టన్నులు లోడ్ వేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను టిప్పర్లు, లారీలు పాటించడం లేదన్నది బహిరంగ రహస్యం. టిప్పర్ బాడీని దాటేసి పైకి కనిపించేలా ఇసుక, గ్రావెల్‌ను నింపుతున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా దానిపై టార్పాల్‌ను గట్టిగా కట్టాలి. అయితే లోడింగ్ పూర్తవ్వగానే పైపైన టార్పాల్ కట్టి వదిలేస్తున్నారు. టిప్పర్లు వేగంగా వెళ్లినప్పుడు ఈ టార్పాల్ పైకి ఎగిరిపోవడంతో ఇసుక, గ్రావెల్ బయటకు వస్తున్నాయి. ఇవి రోడ్లపై పడటం, ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం 5 టన్నుల అధిక లోడ్ లేకుండా ఏ ఒక్క టిప్పర్ రోడ్డు పైకి రావడం లేదని అధికారులు చెబుతున్నారు. హెవీ లోడ్‌తో వేగంగా వెళ్లే టిప్పర్‌కు బ్రేక్ వేసినా వాహనం అదుపులోకి రాదని, కొంత దూరం వరకు బ్రేక్ పని చేయదని చెబుతున్నారు.

**రాజకీయ గండం**

బిల్డర్లు, కాంట్రాక్టర్లు టిప్పర్ల యజమానులుగా ఉంటున్నారు. ఇసుక రీచ్‌లు, క్వారీలు నడిపేవారు, రోడ్డు నిర్మాణం చేసే కాంట్రాక్టర్లు రవాణా నిమిత్తం వాటిని కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారంలో వచ్చే ఇబ్బందుల నుంచి తప్పించుకుని, అక్రమార్జనను పెంచుకునేందుకు పార్ట్‌టైమ్ పొలిటీషియన్ అవతారం ఎత్తుతున్నారు. పదవులను దక్కించుకుని అధికారం అండతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు.

**అనుభవం లేకుండా డ్రైవింగ్**

భవన, రహదారుల నిర్మాణ సామగ్రిని అత్యధికంగా టిప్పర్లు రవాణా చేస్తున్నాయి. యజమానులు బాగానే సంపాదిస్తున్నా డ్రైవర్ల జీతాల విషయంలో కక్కుర్తి పడుతున్నారు. తక్కువ జీతానికి పని చేసే యువత చేతికి యజమానులు స్టీరింగ్ ఇస్తున్నారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని క్వారీల్లోని కంకర, డస్ట్‌ను తరలించేందుకు అనుభవం లేని యువకులను డ్రైవర్లుగా నియమించుకుంటున్నారు. కొన్ని క్వారీల్లో మైనర్లు డ్రైవర్లుగా ఉంటున్నారు. పరిమితికి మించిన వేగం, రోడ్డు ప్రమాదకర మలుపుల్లోనూ అతివేగం, రాంగ్ రూట్‌లో టిప్పర్లను తిప్పుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు.

## ప్రత్యేక అవసరాలు గల వారికి ట్రై సైకిళ్లు పంపిణీ



గన్నవరం, మహానగర్:

నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాలు గల వారికి రూ. 12.60 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే 21 ట్రై సైకిళ్లను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో యార్లగడ్డ పర్యటించిన సమయంలో ప్రత్యేక అవసరాలు గలవారు తమకు ట్రైసైకిళ్ళు ఇప్పించాలని యార్లగడ్డ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావ్ వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకువాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ట్రై సైకిళ్లు అవసరమైన వారి వద్ద దరఖాస్తులు సేకరించిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సేకరించిన దరఖాస్తులకు ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫారసు లేఖ ను జత చేసి ఈ దరఖాస్తులను వికలాంగుల సంస్థకు పంపించి వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు చేసే వరకు నిరంతరాయంగా సంప్రదిపులు జరిపారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు బాపులపాడు మండలంలో ఇద్దరికీ, విజయవాడ రూరల్ మండలంలో ముగ్గురుకి, గన్నవరం మండలంలో 13 మందికి, ఉంగుటూరు మండలంలో ముగ్గురుకి మొత్తం 21 మందికి ఒక్కొక్కటి రూ. 60 వేల విలువ చేసే బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళను వికలాంగుల సంస్థ మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఎనికేపాడులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావు లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడంలో కుటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, టిడిపి నాయకులు మేడేపల్లి రామ, యనమదల సతీష్, బోడపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అసైన్డ్ రైతులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు. సీఆర్డీఏ అధికారులకు కూడా పలుమార్లు వినతులు సమర్పించుకున్నారు. దీంతో రైతులు, భూ యజమానుల ఇబ్బందిని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో ‘అసైన్డ్’ పదం తొలగించి, పట్టా భూమి అని పేర్కొనాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చట్టం 9.24లోని కాలమ్ నంబర్ 7, రూల్ నంబర్ 11(4) క్లాజ్‌ను సవరిస్తూ ప్రభుత్వం బుధవారం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో ‘అసైన్డ్’ పదానికి బదులు ‘పట్టా భూమి’ అని పేర్కొనాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ జీవో ఎం.ఎస.నంబర్ 187ను విడుదల చేశారు.

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు




-మొదటిపేజీ తరువాయి

అవకాశం ఉంది. సూపర్-6 పథకాలతో పాటు పీ-4, రాష్ట్రంలో పెట్టుబడులు- పరిశ్రమల స్థాపన, డీఎస్సీతో 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, సాగునీటి ప్రాజెక్టులు వంటి 20కి పైగా అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించాలని తెదేపా ప్రతిపాదించనుంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం సమీక్షించారు. స్పీకర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభ్యుల హక్కులకు భంగం అంశంపై ఛైర్మన్ మోషేనురాజు అధికారులతో చర్చించారు. ఎమ్మెల్సీలకు సంబంధించి 20, ఎమ్మెల్యేలవి 7 ఫిర్యాదులున్నాయని తెలిపారు. వారి గౌరవానికి భంగం కలగకుండా, ప్రొటోకాల్‌ను విధిగా పాటించేలా జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. సమావేశాల నేపథ్యంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. సభలో నేడు: శాసనసభ ఉదయం 9గంటలకు, శాసనమండలి 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ప్రశ్నోత్తరాలతోనే సమావేశాలు మొదలవుతాయి. తర్వాత ప్రభుత్వానికి సంబంధించి కొన్ని పత్రాలను ప్రవేశపెడతారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ(బీఏసీ) సమావేశం అవుతుంది. ఈ సమావేశాల్లో సభను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చించాలనే ఎజెండాను అందులో ఖరారు చేస్తారు. శాసనమండలి బీఏసీ శుక్రవారం సమావేశం కానుంది.

ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లులపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు మంత్రిమండలి గురువారం భేటీ కానుంది. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఎలా స్పందించాలనే దానిపై సీఎం చంద్రబాబు నిర్దేశించనున్నారు. వైకాపా శాసనసభాపక్ష భేటీ నేడు: శాసనసభకు వెళ్లకూడదని నిర్ణయించుకున్న వైకాపా.. శాసనమండలికి మాత్రం హాజరవుతుంది. గురువారం మధ్యాహ్నం ఆ పార్టీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శాసనసభ్యులు బయట ఏయే అంశాలపై మీడియాతో మాట్లాడాలి, ఎమ్మెల్సీలు మండలిలో ఎలా వ్యవహరించాలనే దానిపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మార్గనిర్దేశం చేయనున్నారు.

# నరేంద్రమోడీ పుట్టినరోజున పేదలకు వైద్య సేవల

- బీజేపీ నేత మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో..
- ప్రారంభించిన ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజును పురస్కరించుకుని భారతీయ జనతాపార్టీ నాయకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ సారధ్యంలో సహృదయ ఫౌండేషన్,మదర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 50వ వార్డు దుర్గా నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి,ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్, రవి యాదవ్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజున పార్టీ నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన యువ నాయకుడు



మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ను ఎంపీ పురందేశ్వరి ఎమ్మెల్సీ సోము వీర్రాజు అభినందించారు. నిర్వాహకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రపంచంలో బలీయశక్తిగా తీర్చిదిద్దుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజున పేదలకు వైద్య సేవలు అందించాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన ప్రజలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందచేశారని ఆయన చెప్పారు.వైద్య శిబిరాన్ని సందర్శించిన వారిలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,టీడీపీ నాయకులు యర్రా వేణు గోపాలరాయుడు,హరి బెనర్జీ,అజ్జరపు రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నాయకురాలు రేలంగి శ్రీదేవి,బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణారావు, యెనుముల రంగబాబు, నీరుకొండ వీరన్న చౌదరి, కొత్తల కిషోర్,ఆదిత్య తదితరులు ఉన్నారు.

# 19న ఛలో మెడికల్ కాలేజీ ఆందోళన

- ఐదు కాలేజీల్లో రెండేళ్లుగా తరగతులు
- నిర్మాణ దశలో మిగిలిన 12 కాలేజీలు
- మండిపడ్డ అధ్యక్షుడు జక్కంపూడి రాజా

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ తమపార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగాలు సంయుక్తంగా ఈ నెల 19న ఛలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఆందోళనకు పిలుపునిస్తున్నట్లు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా చెప్పారు. స్థానిక ప్రకాశనగర్ తన స్వగృహం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో పి.పి.పి. విధానాన్ని అందరూ వ్యతిరేకించాలన్నారు. ప్రజా సంఘాలు మద్దతుగా కలిసి రావాలని ఆయన కోరారు. పేద ప్రజలకు మేలు చేకూరే ప్రభుత్వ మెడికల్ కళాశాలల విధానాన్ని ప్రైవేటీకరణ చేసే ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,కూటమి ప్రభుత్వం విరమించు కోవాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతోనే మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేసి 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తేవడమే కాకుండా 185 ఎకరాల



స్థలాన్ని ఎటువంటి వివాదాలు లేకుండా ఆయా మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేటాయించడం జరిగిందన్నారు. దీనికి నాబార్డ్, కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.8,840 కోట్ల మేర నిధులకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు తీసుకు వచ్చినట్లు జక్కంపూడి రాజా చెప్పారు. రాజమహేంద్రవరం, విజయనగరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నంలో వై.సి.పి. పాలనలోనే భవనాలు నిర్మాణాలు పూర్తి అయ్యి 2023-24 విద్యా సంవత్సరంలో ఒక్కొక్క కాలేజీలో సుమారు 150 చొప్పున మొత్తం 750 సీట్లకు అనుమతులు తేవడం, భర్తీ కావడం జరిగి వరుసగా మూడో సంవత్సరం తరగతులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.మిగిలిన 12 చోట్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని జక్కంపూడి రాజా ఫొటో ప్రదర్శన ద్వారా వివరించారు.రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా నాబార్డ్, కేంద్ర నిధులతో ఈ మెడికల్ కాలేజీల నిర్మాణానికి వై.ఎస్. జగన్ చర్యలు తీసుకుంటే 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్ జగనుకు పేరొస్తుందనే దుర్బుద్ధితో మెడికల్ కళాశాలకు సౌకర్యాలు కల్పించలేమని కేంద్రానికి లేఖ వ్రాయడం దుర్మార్గమని మండిపడ్డారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో రాష్ట్రానికి ఒక మెడికల్ కాలేజీ కాని ఒక సీటు కాని తెచ్చిన దాఖలాలు లేవని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో అధికారం దక్కించుకునేందుకు కనీస ఆలోచనే లేకుండా లెక్కకు మించిన హామీలు గుమ్మరించారని తీరా ఇప్పుడు వీరిని నమ్ముకుని ఓటేసిన యువతను నిరుద్యోగులుగా మార్చారని ఆయన విమర్శించారు.. కూటమి ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా తమ విధానాలు మార్చుకోకపోతే ప్రజలు తరిమితరిమి కొట్టే పరిస్థితి వస్తుందని జక్కంపూడి రాజా హెచ్చరించారు..విలేకరుల సమావేశంలో యువజన విభాగం నాయకులు తగరం సోము, విజయారెడ్డి,జ్యోతి శ్రీనివాస్, నక్కా సురేష్, కంఠమనేని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల చిన్న చూపు తగదుబిబత్తుల.

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల చిన్న చూపు తగ్గదని తల్లిదండ్రులు వారిపట్ల శ్రద్ధ కనపరిస్తే వారిలో సృజనాత్మకత వట్టిపడుతుందని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండ ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణముల నిర్ధారణ శిబిరానికి బత్తుల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలను ఇంటికే పరిమితం చేయడం వల్ల వారు మరింత మానసిక,శారీరక రుగ్మతకు గురి అవుతారన్నారు. అటువంటి పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి కేటాయించిన పాఠశాలలో తర్ఫీదు ఇవ్వడం, ఫిజియోథెరపీ చేయించడం వల్ల మానసికంగాను శారీరకంగానూ బలోపేతం అవుతారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఇటీవల పదోతరగతి పరీక్షల్లో అందురాలు జిల్లా ప్రథమస్థానం సాధించిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్న ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం మనలో ఉండదన్నారు. విభిన్న ప్రతిభావంతులను చిన్నచూపు చూడొద్దని, వారికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకి చర్యలు చేపట్టిందని, వాటిని విభిన్న ప్రతిభావంతులకు అందేటట్లు అధికారులు చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, సమగ్ర శిక్ష అభియాన్ పిఓ సుభాషిణి,ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, ఎన్డీఏ నాయకులు అడ్డాల శ్రీను, రొంగల శ్రీనివాస్, సామ్యవేదం రమణి, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర కార్పెంటర్ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ప్రపంచ నిర్మాణ సృష్టికర్త ఆధ్యాసిల్పి శ్రీ శ్రీ విశ్వకర్మ అని విఘ్నేశ్వర కార్పెంటర్ వర్కర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పలపా సూర్యచంద్రరావు అన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ విఘ్నేశ్వర కార్పెంటర్ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం శ్రీ శ్రీ విశ్వకర్మ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ



విఘ్నేశ్వర కార్పెంటర్ అండ్ వర్కర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి మారోజు సూర్యనారాయణ, సహాయక కార్యదర్శి, పరసవేది సతీష్, కోశాధికారి దివిలి సత్య శివకుమార్, పట్నాల వెంకటరత్నం, కొండపల్లి రత్న సాయి, మార్ని వీరభద్రా చారి, నల్లజర్ల సుబ్రహ్మణ్యం, మారోజు వీరశా

## స్వశక్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని సంకల్పంతో గర్భిణీ స్త్రీల కు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించి మందులను, పోషకాహారాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వశక్త్ నారీ సశక్త్



పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం కొవ్వూరు పట్టణంలోని 14 వ వార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నందు మహిళలకు గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా అందించడంతోపాటు పోషకాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి వారు ఆరోగ్యంతో పాటు వారి కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో బాధ్యతగా ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా వినియోగించుకోవాలన్నారు గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతలను తీసుకోవడంలో విఫలం అయిందని రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని తెలుగుదేశం పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు అర్జిల్లి రామకృష్ణ, టీ మోహన్ రావు, ప్రతాప్ జొన్న బాలకృష్ణ, నరేష్ తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ ఘనంగా జన్మదిన వేడుకలు

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.బిజెపి నాయకులు పెరుగుపోతు రాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ



జన్మదినోత్సవ వేడుకలలో ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానుల ఆనందోత్సవాల మధ్య 15 కేజీల కేకును కట్ చేసి అందరికీ అందించారు . ఈ జన్మదిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పెరుగు పోతురాజు,జనసేన సీనియర్ నాయకులు పీకే రంగారావు , కొవ్వూరు ఏఎంసీ డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్, పంగిడి ఈవో ముత్యం ,జనసేన అధ్యక్షులు కన్నప్ప , పెరుగు శివ ,పూడి జగదీష్ , మడిచర్ల నాగరాజు , శ్రీ విజయ దుర్గ లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ దుర్గారావు , మా లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి చారిటబుల్ ట్రస్టు మంత్రి కందుల జన్మదిన సేవలు



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ పుట్టినరోజు సందర్భంగా వేమగిరి జనసేన నాయకుడు అల్లంపల్లి ప్రసాద్ ఆద్వర్యంలో ధవళేశ్వరం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్టు యందు కేక్ కటింగ్ చేసి అనంతరం వృద్ధులకు బట్టలు మరియు బోజనాలు పంచడం జరిగింది, అనంతరం అల్లంపల్లి ప్రసాద్ మాట్లాడుతూ మా నాయకుడు కందుల దుర్గేష్ అడుగు జాడల్లో సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటామని, ఇటీవల జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నాడు కూడా వేమగిరి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంచిపెట్టి వివిధ సేవా కార్యక్రమాలు చేశామని ఇలాంటి సేవ కార్యక్రమాలకి వేమగిరి జనసేన పార్టీ తరుపున మేము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో వేమగిరి ఏఎంసి డైరెక్టర్ మూర్తి, ప్రముఖ న్యాయవాది శేఖర్, రూరల్ కాపు యూత్ ప్రెసిడెంట్ రావిపాటి మణి, జనసేన యూత్ లీడర్ పరిమి మణి, పాపోలు బుజ్జి, వేమగిరి జనసేన బిసి నాయకులు బొక్క నరేష్, శ్రీను,అప్పారి రాంబాబు, అనిల్,జన సైనికులు సాయి చరణ్,ఉపేంద్ర,అల్లంపల్లి సాయి,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యశ్రీ రంగా దంపతులను అభినందించిన బత్తుల.

- బత్తులకు కృతజ్ఞతలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం తూర్పు గోనగూడెం సర్పంచ్ గళ్ళ సత్యశ్రీ రంగా దంపతులను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అభినందనలు తెలిపారు. బుధవారం గళ్ళ దంపతులు రాజమహేంద్రవరంలోని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి, సర్పంచుల కోటాలో గళ్ళ సత్యశ్రీకి రాజానగరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ సభ్యురాలుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గళ్ళ దంపతులకు శాసనసభ్యులు బత్తుల పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరిస్తూ అభినందనలు తెలియజేశారు. రైతులకు అందుబాటులో ఉంటూ, జనసేన పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని బత్తుల అన్నారు.

## బిజెపి కార్యాలయంలో విశ్వకర్మ జయంతి నివాళులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు రాజమండ్రి




జిల్లా పార్టీ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. పురందేశ్వరి, సోము వీర్రాజు మాట్లాడుతూ నేడు శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి మహాభారతము విశ్వకర్మను వేయి కళలకు అధినేతగా అభివర్ణించింది. ఈ రోజున వారు వారి పనిముట్లను విశ్వకర్మగా భావించి పూజిస్తారు.మేడే మనకు శ్రామిక దినోత్సవం కాదని, విరాట్ విశ్వకర్మ జయంతే భారతీయులకు శ్రామిక దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రేలంగి శ్రీదేవి,స్టేట్ సెక్రటరీ బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణ,యేనుముల రంగబాబు,కందుకూరి మనోజ్,నెల ప్రసాద్,తగరం సురేష్,వీరవీరాంజనేయులు, రెడ్డమ్మ, గీత, డాక్టర్ ఉమా, డాక్టర్ పద్మావతి, అకరాల పవన్ కుమార్, గోవింద్, చింతపల్లి సతీష్, కొల్లాపూర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఉద్దేశించి ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించ బడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం ఉద్ధేశ్యంతో ఈ దినోత్సవం జరుప బడుతుంది. 2003లో అమెరికా యొక్క క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటి చట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న ఈ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది.జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం.మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పర్యావరణ పరిరక్షణకు వెదురే మార్గం



ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఈ రోజును వెదురు ప్రాముఖ్యతను తెలియ జేయడం, దాని వినియోగాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణలో దాని పాత్రను గుర్తు చేయడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేశారు. 2009లో థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన ఎనిమిదవ ప్రపంచ వెదురు కాంగ్రెస్ సందర్భంగా ప్రపంచ వెదురు సంస్థ దీనిని అధికారికంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచ దేశాలు, ముఖ్యంగా ఆసియా దేశాలు, ఈ దినోత్సవాన్ని విశేషంగా పాటిస్తున్నాయి. వెదురు ఒక గడ్డి జాతికి చెందినప్పటికీ చెట్లంత ఎత్తుగా పెరిగి మానవ జీవన విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నది. దీనిని అద్భుత మొక్క అని, పేదల ఉక్కు అని పిలవడం దాని బహుముఖ వినియోగాల వలన. రోజుకు కొన్ని అడుగుల వరకు పెరిగే వేగవంతమైన పెరుగుదలతో పాటు ఇతర చెట్ల కంటే ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేస్తూ వాయు మండలంలో ఉన్న కార్బన్ డయాక్సైడ్‌ను అధికంగా గ్రహించడం ద్వారా పర్యావరణ సమ తుల్యతకు విశేష సహాయం చేస్తుంది. భూసారాన్ని కాపాడడం, వరదల ప్రభావాన్ని తగ్గించడం, నేలలో తేమ నిల్వ ఉంచడం వంటి ప్రకృతి సంరక్షణలో కూడా వెదురు ఒక అద్భుతమైన సహజ వనరుగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వెదురుకు 1200కుపైగా జాతులు ఉన్నాయి. వాటిలో సుమారు 136 జాతులు భారతదేశం లోనే లభ్యమవు తున్నాయి. అసోం, త్రిపుర, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ వంటి ఈశాన్య రాష్ట్రాలు వెదురు సమృద్ధిగా పెరిగే ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. నేషనల్ బాంబూ మిషన్ నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 13.96 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో వెదురు పెరుగుతోంది. ఈ విస్తీర్ణంలో సగం కన్నా ఎక్కువ భాగం ఈశాన్య రాష్ట్రాల్లోనే ఉంది. భారతదేశ వెదురు ఉత్పత్తి ప్రపంచ ఉత్పత్తిలో దాదాపు 45 శాతం ఉండటం విశేషం. గ్రామీణ జీవన విధానంలో వెదురు ఒక అవిభాజ్య భాగంగా నిలుస్తూ ఇళ్ల నిర్మాణం, చిన్న వంతెనలు, నీటి కాల్వలు, మేడలు, బావులు, గోడల కట్టడాలు అన్నీ వెదురుతోనే సాధ్యమవు తున్నాయి. లక్షలాది మంది వడ్రంగులు, బుట్టల కార్మికులు, పూలమాలలు చేసే వృత్తిదారులు, పతంగి తయారీ దారులు, నూలు వృత్తి నిపుణులు, వాయిద్య కారులు ఉపాధి కోసం వెదురు పైనే ఆధారపడి ఉన్నారు. కాగితం పరిశ్రమలో వెదురు ముడి సరుకుగా ఉపయోగ పడుతుండగా, ఆధునిక కాలంలో ఫర్నిచర్, అంతర్గత అలంకరణ వస్తువులు, ఫ్లోరింగ్, బట్టలు, వంట పాత్రలు, టూత్ బ్రష్‌లు, బొమ్మలు, సంగీత వాయిద్య పరికరాలు వంటి ఎన్నో వస్తువులు కూడా వెదురు తోనే తయారవు తున్నాయి. అంతేకాక వెదురు మొగ్గలు ఆసియా దేశాల్లో ఆహారంగా వినియోగించ బడుతూ పోషక విలువలతో కూడిన ప్రత్యేకమైన పదార్థంగా గుర్తింపు పొందాయి. వెదురు పర్యావరణ పరిరక్షణలో అపూర్వ సహాయం చేస్తుంది. భూమి తాపాన్ని తగ్గించడం, గాలి నాణ్యతను మెరుగు పరచడం, వాతావరణ మార్పుల దుష్ప్రభావాలను నియంత్రించడం వంటి అనేక విధాలుగా తోడ్పడుతుంది. మూడేళ్ల లోనే పూర్తిగా ఎదిగే వెదురు వేగవంతమైన పచ్చదన విస్తరణకు కారణ మవుతుంది. ఈ కారణంగానే పర్యావరణ శాస్త్రవేత్తలు వాతావరణ సంక్షోభానికి వెదురును సమర్థవంతమైన పరిష్కారంగా సూచిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నతరహా పరిశ్రమల విస్తరణలో కూడా వెదురు ఒక కీలక వనరుగా మారింది. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ సంఘాలు వెదురుతో మరిన్ని పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారు చేయడానికి, పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయి. మొత్తం మీద వెదురు మానవ జీవన విధానం, పర్యావరణ సమతుల్యత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివృద్ధి అన్నీ కలిపిన జీవనాధారమని చెప్పవచ్చు. యుగాలుగా మానవుడి జీవితంలో భాగమైన ఈ ఆకుపచ్చ బంగారాన్ని సంరక్షించడం, విస్తరించడం మన అందరి బాధ్యత. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న జరుపుకునే ప్రపంచ వెదురు దినోత్సవం ఈ బాధ్యతను మనకు గుర్తుచేస్తూ పచ్చదనానికి, భవిష్యత్తు తరాల భద్రతకు మనం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిస్తోంది.

# సురక్షిత తాగు నీటితోనే ప్రజారోగ్యం



జీవులకు ప్రాణాధారం నీరు మాత్రమే. నీరు ఒక సార్వత్రిక ద్రావణి. జలం లేకుండా జీలడవనం సాగదు. ప్రకృతి ప్రసాదించిన సహజ అమూల్య వనరులుగా నీటి నిల్వలు కలిపిస్తాయి. నదులు, సరస్సులు, చెరువులు, వాగులు, సముద్రాలు, భూగర్భజలాలు లాంటి పలు నీటి వనరులు సకల ప్రాణికోటికి అందుబాటులో ఉన్నాయి. రసాయనశాస్త్ర పరంగా నీటిని త్రిపరమాణుక విజాతీయ అణువుగా నామకరణం చేశారు. రెండు హైడ్రోజన్ పరమాణువులు, ఒక ఆక్సీజన్ పరమాణువు కలిసి %ఎ2ూ% అను రసాయన ఫార్ములాతో సూచించడం జరుగుతోంది. సురక్షిత మంచి నీరు అందించినపుడు మాత్రమే పలు వ్యాధులకు అడ్డుకట్టపడుతుంది. కలుషిత నీరు తాగితే కలరా, డయేరియా, టైఫాయిడ్, డిసెంట్రీ, హెపటైటిస్, మలేరియాసిస్ లాంటి తీవ్రమైన వ్యాధులు సోకుతాయి. మానవాళి ఎదుర్కొంటున్న 80 శాతం రోగాలకు కలుషిత తాగు నీరే కారణమని తెలుస్తున్నది. ప్రపంచ మరణాల్లో 5 శాతం వరకు కలుషిత నీటి వల్ల కలుగుతున్నట్లు నిర్ధారించారు. భారత్‌లో 70 మిలియన్ల మరణాలు డయేరియా కారణంగా నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, విశ్వవ్యాప్తంగా ప్రతి ముగ్గురు జనాభాలో ఒక్కరు సురక్షిత నీటికి దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భూమండల ఉపరితలంపై 71 శాతం నీరు ఆక్రమించి ఉంది. ప్రపంచంలోనే నీటిలో 3 శాతం మాత్రమే సురక్షిత మంచి నీరుగా అందుబాటులో ఉన్నది. మిగిలిన 97 శాతం నీరు సముద్రాలు, మంచు కొండల రూపంలోనే ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత నీరు అందడం లేదు. పరిసరాల పరిశుభ్రతకు కూడా నీటి అవసరం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా తాగు, సాదు నీటి కొరతలను తట్టుకోవడానికి, అందుబాటులో ఉన్న నీటిని కలుషితం కాకుండా చూసుకోవడానికి, తరుచుగా నీటి నాణ్యతలను తెలుసుకోవడానికి సంబంధించిన అవగాహన కల్పించడానికి 2003 నుంచి అమెరికాకు చెందిన మంచి నీటి సంస్థ చొరవతో ప్రతి ఏట 18 సెప్టెంబర్ రోజున "ప్రపంచ నీటి పర్యవేక్షణ దినం (వరల్డ్ వాటర్ మానిటరింగ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మనకు స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను తరుచుగా పరీక్షించుకోవడం, నీటి నాణ్యత పట్ల అవగాహన కలిగి ఉండడం, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరి అవుతున్నది. నీటి నాణ్యతను విచ్ఛిన్నం చేయడానికి పురుగు మందులు, రసాయన ఎరువులు, మురుగు నీరు, రసాయన వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థాలు, మానవ ప్రమేయం వ్యర్థాలతో నీరు కలుషితం కావడం, చమురు లీక్ కావడం లాంటివి దోహదపడుతున్నాయి. వీటికి తోడుగా ఉష్ణోగ్రత, ఆమ్లత్వం, కరిగి ఉన్న ఆక్సీజన్, క్లారిటీ లాంటివి కూడా పనిచేస్తాయి. నీటిని శుద్ధి చేయడానికి వడపోత, స్వేదనం, మరిగించడం, క్లోరినేషన్ లాంటివి దోహదపడతాయి. నేడు అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ ప్రపంచదేశాల్లో ఇథియోపియా, ఉగాండా, సోమాలియా, నైజీరియా, పాకిస్థాన్, మొజాంబిక్ లాంటి దేశాల్లో అధిక జనాభాకు సురక్షిత తాగు నీరు అందడం లేదు. నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తరుచుగా నీటి నాణ్యతను పరీక్షించుకోవడం, సురక్షిత తాగు నీటి అవసరాలను అవగాహన పరచడం, సభలు/ సమావేశాలు నిర్వహించి నీటి పర్యవేక్షణ ప్రాధాన్యాన్ని వివరించడంతో లాంటి కార్యక్రమాలను తేపట్టాలి. నీటి రవాణాలో లీకేజీలను అడ్డుకోవడం, నల్లా నీరు వృధా కాకుండా చూసుకోవడం, సూక్ష్మ సేద్యం చేయడం, స్ప్రింక్లర్లను వాడడం, నీటి పొదుపు పట్ల విద్యార్థులకు అవగాహన కలిపించడం లాంటివి వివరించాలి. గ్రామీణ భారతంలో 83 శాతం, పట్టణ జనాభాలో 91 శాతం జనాభాకు సురక్షిత నీరు లభిస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జలంతో జనానికి విడదీయరాని బంధం ఉన్నది. పేదరికం, అధిక జనాభా, నిరక్షరాస్యత వంటి కారణాలు కూడా సురక్షిత నీటి లభ్యతకు ప్రతిబంధకాలుగా పని చేస్తున్నాయి. విద్య, వైద్యం, సురక్షిత తాగు నీరు లభించడం ఒక ప్రాథమిక హక్కు అని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద అధికంగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా 3 బిలియన్ల ప్రజలు అంతర్జాతీయ నీటి వనరులపైన మాత్రమే ఆధారపడుతున్నట్లు, అందులో కేవలం 24 దేశాలు మాత్రమే ఒక అంతర్జాతీయ ఒప్పందాలను చేసుకున్నాయని తెలుస్తున్నది. తాగు, సాగు నీటి లభ్యతపై ప్రపంచ శాంతి ఆధారపడి ఉన్నది. నీటి కోసం వివిధ పౌర సమూహాలు, దేశాలు ఘర్షణ పడుతున్నాయి. సహజ నీటి వనరులను సక్రమంగా వాడుకోని యెడల కలుషిత జలాలు ఏరులైపారి రోగాలను వ్యాపింపజేస్తాయి. నేటి పౌర సమాజం నీటిని పొదుపుగా వాడుకుంటూ, కలుషితం కాకుండా చూసుకుంటూ, నీటి వనరులను పర్యవేక్షించుకుంటూ ఆయురారోగ్యాలతో మనుగడ సాగిద్దాం, నీటి ఆధార అనారోగ్యాలకు అడ్డుకట్ట వేద్దాం.

## భారీగా పెరిగిన బంగారు రుణాలు

సాధారణంగా చిన్న మొత్తం రుణాలపై ఆధారపడే తక్కువ ఆదాయ రుణగ్రహీతలు తక్షణ అవసరాల కోసం బంగారు రుణాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ మేరకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) గణాంకాలు చెబుతున్నాయి. పెరుగుతున్న బంగారం ధరలు, ఇతర అన్-సెక్యూర్‌డ్ క్రెడిట్‌తో పోలిస్తే బంగారు రుణాలపై తక్కువ వడ్డీ రేట్లు, కొత్త రుణాలను మంజూరు చేయడంలో మైక్రోఫైనాన్స్ సంస్థలు(ఎంఎఫ్‌ఐ) ఎక్కువ తనిఖీ వంటీ అంశాలు ఇందుకు కారణమయ్యాయి. ఆర్‌బీఐ తాజా డేటా ప్రకారం, ఈ ఏడాది జూన్ నాటికి బంగారంపై రుణాలు 122 శాతం పెరిగాయి. అయితే మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ నుంచి వచ్చిన డేటా అదే సమయంలో మైక్రోఫైనాన్స్ రుణాలు 16.5 శాతం తగ్గాయని చూపుతోంది. మైక్రోఫైనాన్స్ సంస్థల విషయంలో అమలవుతున్న కఠినమైన నిబంధనలు, అన్‌సెక్యూర్డ్ చిన్న రుణాల లభ్యత తగ్గడం వల్ల కూడా ప్రజలు బంగారం తాకట్టు పెట్టేందుకే చూస్తున్నారు. ముఖ్యంగా నెలవారీ ఆదాయం లేని, తక్కువ డాక్యుమెంటేషన్ ఉన్న గ్రామీణ ప్రాంతాలు, అసంఘటిత రంగాలలో ఉన్న వారి నుంచి బంగారు రుణాలకు అధిగ డిమాండ్ ఉంది. ఆర్‌బీఐ డేటా ప్రకారం, 2025, జూలై నాటికి బంగారు ఆభరణాలపై ఉన్న రుణాల విలువ రూ. 2.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇదే సమయానికి అన్-సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ రుణాలు కేవలం 6 శాతం పెరిగి రూ. 2.91 లక్షల కోట్లకు చేరాయి. వ్యక్తిగత రుణాలు 8 శాతం పెరిగి రూ. 15.36 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం 18 సెప్టెంబర్ 2025
www.viswamvoice.com






## ఆళ్ల గోవింద్ ని పరామర్శించిన పెందుర్తి అభిరామ్.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆళ్ల గోవింద్ మాతృమూర్తి ఆళ్ల వీరరాఘవమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పెందుర్తి అభిరామ్, తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం స్వర్గీయ వీరరాఘవమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మింగి లక్ష్మీనారాయణ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో విశ్వకర్మ భగవానుడి జయంతి ఘనంగా




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్, ధవలేశ్వరంలోని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశ్వకర్మ భగవానుని జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి అనపర్తి శాసనసభ్యులు నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు,టిడిపి సీనియర్ నేత, టి ఎన్ టి యు సి ఉభయ తూర్పు గోదావరి జిల్లాల మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజాదికాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రీ అప్పలస్వామి, వీరమల్ల సత్తిబాబు,దమర సింగ్ బ్రహ్మజీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిర్తిపాడు సొసైటీ పాలకవర్గ సభ్యులను సత్కరించిన రుడా చైర్మన్ బొడ్డు

నేడు ప్రమాణస్వీకారం చేసిన సభ్యులకు అభినందనలు తెలియజేసిన బొడ్డు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో ది: వెంకటరామ ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకార మహొత్సవంలో రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ %ఁ% రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసి సాలువతో వారిని సత్కరించారు.

## కలెక్టర్ కీర్తి చేకూరిను కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా లో కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కీర్తి చేకూరి ను కలిసి అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గానికి చెందిన పలు అంశాలను చర్చించడం జరిగింది.

# ఘనంగా మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలు

- నిడదవోలులో అనేక సేవా కార్యక్రమాలు
- సర్వమత ప్రార్థనలు , ఆశీర్వచనాలు





**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** నిడదవోలు పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు, జనసైనికులు, అభిమానులు మంత్రి దుర్గేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు హాజరై మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు విజ్జేశ్వరం నుండి నిడదవోలు వరకు ర్యాలీగా వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ లయన్స్ క్లబ్‌కి చేరుకోగానే సర్వమత ప్రార్థనలతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అభిమానులు, పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమ స్థలంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, అభిమానులు ఆలపించిన పాటలు వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. సభా ప్రాంగణంలో మంత్రిని ఆత్మీయంగా కలిసిన ప్రజలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు పెద్ద బలం అని, ఎప్పుడూ సమాజ సేవకే ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఆరోగ్యం, విద్య, యువత అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం తన కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత రక్తదానంలో ముందుండడం చూసి ఆనందంగా ఉందని అన్నారు. అలాగే పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు తాను కృషి చేస్తానని, రాష్ట్రం కళలు, సాంప్రదాయాలు, వారసత్వ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అమలాపురంలో ఘనంగా మోడీ పుట్టినరోజు వేడుకలు

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు,ఎంపిహరీష్ మాధుర్

**అమలాపురం, టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎంపీ హరీష్ మాధుర్ ప్రారంభించారు, ఈసీజీ విభాగాన్ని అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వారు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జీఎస్టీ తగ్గించినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే ప్రధాని దేశానికి దొరకడం అదృష్టం అన్నారు. ఆయన నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం తో ఉండాలన్నారు. నల్లా పవన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తన దార్శనిక నాయకత్వం, అవిశ్రాంత కృషితో భారతదేశానికి కొత్త దిశా నిర్దేశం చేశారని ఆయన జీవితం పూర్తిగా మచ్చలేనిదని. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ తో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని. పలు దేశాల ప్రజలు మోడీ లాంటి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నాని పవన్ అన్నారు. నరేంద్ర మోడీ ప్రపంచ నాయకుడని నల్లా పవన్ అన్నారు. స్వావలంబన మరియు అభివృద్ధిపై దృష్టి సాధించి భారత దేశాన్ని బలోపేతం చేస్తున్నారన్నారు. నేటి నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కంటి వైద్య శిబిరంలో కళ్లజోళ్లు అవసరం అయిన వాళ్లకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, అమలాపురం పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా, యాళ్ల దొరబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, చిరంజీవి ప్యాన్స్ అధ్యక్షులు నల్లా చిట్టిబాబు, టీడీపీ మహిళా సీనియర్ నాయకులు పెచ్చెట్టి విజయలక్ష్మి, జనసేన పార్టీ నాయకులు కల్వకొలను తాతాజీ, ఏడిద శ్రీను, నల్లా అజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు ఘన సత్కారం..

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఇటీవల ప్రకటించిన ఏపీ డీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించి ఉద్యోగాలు పొందిన ముగ్గురు అభ్యర్థులను అమలాపురం బీబీసీ ఇనిస్టిట్యూట్ బుధవారం ఘనంగా సత్కరించింది. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్(తెలుగు) గా విజయం సాధించిన అయినవిల్లి లంకకు చెందిన కొల్లు లక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ (ఫిజిక్స్) సాధించిన విలసకు చెందిన గుత్తుల వెంకట లక్ష్మి, మరో అభ్యర్థి స్కూల్ అసిస్టెంట్(బయాలజీ)గా విజయం సాధించిన ఖండ్రిగకు చెందిన పీవీవీ సత్యనారాయణలను బీబీసీ ఇనిస్టిట్యూట్ అధినేత సరెళ్ల రత్నప్రసాద్, ఇనిస్టిట్యూట్ సిబ్బంది దుశ్సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా బీబీసీ ఇనిస్టిట్యూట్ అధినేత రత్నప్రసాద్ మాట్లాడుతూ కష్టపడిన వారికి ఫలితం ఖచ్చితంగా లభిస్తుందని, దీనికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో అభ్యర్థులు ముందుకు సాగాలని అన్నారు. పట్టుదల, లక్ష్యం దిశగా విజయం సాధించేందుకు ముందుకు వచ్చే అభ్యర్థులకు బీబీసీ ఇనిస్టిట్యూట్ ఎప్పుడు అండగా నిలుస్తోందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఫ్యాకల్టీలు బి.వరప్రసాద్, హర్షవర్ధన్, రజని, కోటేశ్వరరావు, విమల, చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నిర్వహించిన ప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలు.

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలోఘనంగా నిర్వహించిన ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు.ప్రత్యేక పూజలు పాలాభిషేకం నిర్వహించిన కూటమి నాయకులు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద బుధవారం నాడు బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సమాజ సేవలో దేశాభివృద్ధి ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే మోడీజీ సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా వర్ధిలాలని కోరుతూ రామాలయంలో పలు ఆలయాల్లో ఆయన పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి మోడీ చిత్రపటానికి కూటమి నేతలు అభిమానులు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కేకును ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎన్డియే కూటమి నాయకులు గ్రామ పెద్దలు అభిమానులు చేతులు మీదుగా కట్ చేసి జననేత దేశ ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు చిన్నారులకు పెద్దలకు బిస్కెట్లు చాకెలెట్స్ స్విట్స్ అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబ నుండి వచ్చిన నరేంద్ర మోడీజీ దేశభక్తిని సాటుకుంటూ అన్ని రంగాల్లో దేశ అభివృద్ధికి పాటు పడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే విశ్వగురు స్థానంలో నిలబెట్టారన్నారు కృషి పట్టుదల దృడమైన సంకల్పంతో ప్రపంచ నేతగా ఎదిగిన ప్రధాని నరేంద్రుని నాయకత్వ పటిమను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కొత్తపేట నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ కమిటీ అధ్యక్షులు రాచకొండ సతీష్. గ్రామ పెద్దలు.తెలుగురైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి).జనసేన పార్టీ ఈతకోట గ్రామ వన్ ఎంపిటిసి బొరుసు సీతారత్నం.గ్రామ పెద్దలు. తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మిరియాల రాము,లక్ష్మీపోలవరం నీటి సంఘం అధ్యక్షులు. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రామ్మోహన్ రావు (రాము ).ఎమ్ఆర్పియస్ మండల అధ్యక్షులు కొడమంచిలి చిరంజీవి. టీడీపీ నాయకులు మాజీ ఎంపిటీసీ. కముజు గణపతి. మాజీ ఎంపిటీసి మానే గోవిందు.మాజీ ఎంపిటీసి గండ్రోతు రాజు.ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్ గెడ్డం వెంకటేశ్వరరావు.రేషన్ డీలర్ నిచ్చినకోళ్ల వేంకటేశ్వరావు.జనసేన వీర మహిళా గండ్రోతు దుర్గాదేవి.పెద్దలు ధర్మసనం నాగేశ్వరరావు. గండ్రోతు రాముడు.మండవిల్లి సతీష్.వివి వినాయక్ సేవా యాత్ అధ్యక్షులు. ప్రజా సేవకుడు గండ్రోతు దుర్గాసురేష్.జనిపిరెడ్డి సత్తిబాబు. దామోదర్ భాస్కర్ రావు. నరాలశెట్టి ఫణి కుమార్,యర్రంశెట్టి ఆదినారాయణ.దంగేటి పండు. జనిపిరెడ్డి అశోక్.నాగిరెడ్డి దుర్గారావు.యర్రంశెట్టి సత్తిబాబు.బీజేపీ జనసేన టీడీపీ కూటమి నాయకులు.గ్రామ పెద్దలు. అభిమానులు. తదితరులు పాల్గొన్నారు




## వన్నె చింతలపూడి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఏడాప్ట్ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి దత్తత తీసుకున్న అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామంలో పరమ హంస యోగ నంద కంటి హాస్పిటల్, ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వేమగిరి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నడింపల్లి వెంకట రామరాజ ఆధ్వర్యంలో నిర్వహించారు.254 మందికి కంటి పరీక్షలు చేయగా22 మందికి ఆపరేషన్ నిమిత్తం పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి పంపడం జరిగింది.110 మందికి కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని నడింపల్లి వెంకట రామరాజ తెలిపారు.. సేవా సంస్థల ద్వారా గ్రామంలో ప్రజలకు ఉచిత వైద్యం అందేలా కృషి చేస్తున్న నడింపల్లి వెంకట రామరాజు ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నక్కా రాజా రత్న నాగావాణి కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు పరమట నాగమణి, మాజీ సర్పంచ్ పరమట మోహన్ కుమార్, ఉప సర్పంచ్ యర్రంశెట్టి వీరభద్రరావు, నడింపల్లి అర్జున్ వర్మ,ఉదయబాబు, పరమట సురేష్,గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్లోన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలపై ఏడుకొండల వారి మెండైన దీవెనలు ఉండాలి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** తిరుమల శ్రీవారిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం దర్శించుకున్నారు. తిరుమలేశుని దర్శనానికి విచ్చేసిన మంత్రి సుభాష్ కు ఆలయ అధికారులు, పండితులు ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి సుభాష్ తో పాటు యానం ఎమ్మెల్యే అశోక్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమపాళ్లలో సంపూర్ణంగా అమలు జరుగుతున్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్ని విజయవంతంగా అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వంపై, రాష్ట్ర ప్రజలపై ఆ ఏడుకొండల వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వెల్లడించారు.

## కప్పల వరప్రసాద్ చిత్రపటానికినివాళులు

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** మండల కేంద్రమైన రావులపాలెంలోఅనారోగ్యంతో ఇటీవల మరణించిన కప్పల వర ప్రసాద్ చిత్రపటానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రమాద కేసుల్లో పరిహారం అందించడంలో సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాలి

**– జిల్లా ప్రధానన్యాయమూర్తి గంధం సునీత,సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అండ్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసులలో బాధితులకు పరిహారం అందించే విషయంలో గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలను కచ్చితంగా అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు."మోటారు వాహనాల చట్టం,1988" మరియు "హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022" ప్రకారం పరిహారం చెల్లింపులో ప్రతి ఒక్క సభ్యుడు తమ వంతు సహకారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. సమావేశంలో కొత్తపేట ఆర్.డి.ఒ పి. శ్రీకర్, తూర్పు గోదావరి జిల్లా ఆర్.డి.ఒ ఆర్ .కృష్ణ నాయక్ , రామచంద్రపురం ఆర్.డి.ఒ డి. అఖిల , రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి. రఘువీర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, రాజమహేంద్రవరం ట్రాఫిక్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## సీతానగరం మండలంలో ఘనంగా ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరంమండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి అధ్యక్షతన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలకు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి కేకును కట్ చేసి పలువురు అభిమానులకు పంచారు. మండల నాయకులు మద్దాల కొండలరావు,మట్టాడి వెంకటరమణ,దాసరి సుబ్బారావు,మద్దాల అచ్చమ్మ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు అర్చన చేయించారు. నరేంద్ర మోడీ జన్మదిన వేడుకను పురస్కరించుకొని మద్దాల కొండలరావు పలువురు వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ప్రజా సేవకు ఆయన చూపిన మార్గాన్ని తామూ అనుసరిస్తున్నామని కార్యకర్తలకు నీరుకొండ వీరన్న చౌదరి సూచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి అచ్చియ్య,కాంద్రువీరన్న, గూడపాటి జయరాం,దాసరి సుబ్బారావు,మట్టాడి వెంకటరమణ,మద్దాల కొండలరావు,ఏఎంసీ డైరెక్టర్ మద్దాల అచ్చమ్మ,కొట్టా కృష్ణకుమారి, కరోతి లక్ష్మి,కుచ్చర్ల చంటి,కందవల్లి సాయి, నేదునూరి పోసియ్య,డాక్టర్ ఏ వి కే చైతన్య,పెంద్యాల వెంకటేశ్వరరావు,పెరుగు శ్రీనివాస్,పాలడుగుల శ్రీవిద్య,పలువురు అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బొడ్డు ఆధ్వర్యంలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు.

**– తెదేపా కార్యాలయంలో సంబరాలు.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ రాజమహేంద్ర వరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెంకటరమణ చౌదరి తదితరులు మోదీ 67వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ ప్రపంచ విశ్వ గురువు నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.13ఏళ్లు ముఖ్యమంత్రిగా, 11ఏళ్లు భారతదేశ ప్రధానిగాను కొనసాగుతున్న మోదీ తీసుకున్న సంస్కరణలు భారతదేశాన్ని అగ్రగామిగా నిలుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగ కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు, రొంగల శ్రీనివాస్, నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, పుప్పాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మెరుగైన వైద్యసేవలను అందిచడం లక్ష్యం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** మహిళలకు మెరుగైన వైద్యసేవలను అందిచడం, ఆరోగ్యాన్ని పరిరక్షించడం ఒకానొక లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగానే స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ – శక్తిమంతమైన కుటుంబం) పేరిట నూతన కార్యక్రమాన్ని ప్రారంభించాయని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని 17 నుంచి అక్టోబర్ 2 వరకూ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇహిళలకు సమగ్ర ఆరోగ్య సేవా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఉన్నాయని తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు, ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించడం, తల్లీ బిడ్డల ఆరోగ్యం వంటి అంశాలను వైద్య బృందం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలని ఆదేశించారు. ఆరోగ్యకరమైన శిశువుల జననం ద్వారానే మెరుగైన ఆరోగ్య వంతమైన సమాజం రూపొందు తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా సేవా పక్వాడా కార్యక్రమం



**కాకినాడ, విశ్వంవాయిస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్. క్యాంపస్‌లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఏర్పాటు చేసిన "సేవా పఖ్వాడా" కార్యక్రమం లో భాగంగా హరితహారం%-%గ్రీన్ కవర్ మొక్కల నాటడం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎన్‌జీసీ ఈస్టర్న్ ఆఫ్షోర్ అసెట్, కాకినాడ ఆధ్వర్యంలో వంద మొక్కలను మరియు నాటేందుకు కావలసిన శ్రామిక సహాయం సహా స్పాన్సర్ చేశారు. అటవీశాఖ సాయంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. విశ్వవిద్యాలయ క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ %-% "పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఓఎన్‌జీసీ చేపట్టిన ఈ కార్యక్రమం విశేషంగా అభినందనీయది. విద్యార్థులు, సిబ్బంది చురుకుగా పాల్గొనడం పచ్చదనం పెంపొందించడానికి ప్రేరణగా నిలుస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్‌జీసీ కాకినాడ ప్రతినిధులు రవీంద్ర, సన్నీ చౌదరి, అటవీశాఖ అధికారులలో ఎం. సత్యపద్మావతి (ఎఫ్.ఆర్.ఓ), ఎ. రవి (డిప్యూటీ ఆర్.ఓ), సరిబాల (డిప్యూటీ ఆర్.ఓ) పాల్గొన్నారు. విద్యార్థులు పర్యావరణ అవగాహన నినాదాలు చేస్తూ చురుకుగా మొక్కలు నాటడంలో పాలుపంచుకున్నారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 19 న అన్నవరంలో విద్యుత్తు కోతలు ఇవే... !



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం అన్నవరం – కత్తిపూడి 33 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం 19 న ఉదయం 8 – 2 గంటల మద్య విద్యుత్తు సరఫరాను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు జగ్గంపేట విద్యుత్తు శాఖ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నవరం సబ్ స్టేషన్ నుండి దేవస్థానం సబ్ స్టేషన్ వరకు, దేవస్థానం సబ్ స్టేషన్ నుండి కత్తిపూడి సబ్ స్టేషన్ వరకు లైన్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తూ మరమ్మత్తు పనులు చేస్తున్నందు వలన విద్యుత్తు సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల దేవస్థానం సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ ఫీడర్ సుబ్బరాయపురం నుండి ఆంధ్రా బ్యాంక్ వరకు, సుబ్బరాయపురం నుండి బైపాస్ లోని పాత ప్రసాదం కౌంటర్ వరకు, రత్నగిరి కొండపైన దేవస్థానానికి విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేస్తున్నామన్నారు. అందువలన గృహ వినియోగదారులు, చిన్న తరహా పారిశ్రామికవేత్తలు, లాడ్జ్ ఓనర్లు, ఇతర వినియోగదారులు ఈ విద్యుత్తు అంతరాయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని జగ్గంపేట విద్యుత్తు శాఖ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు బుధవారం ఆ ప్రకటనలో తెలిపారు.

## కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో ప్రపంచ రోగి భద్రత దినోత్సవం




**కాకినాడ, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా కాకినాడ సిటీలోని స్థానిక టీం ఆసుపత్రిలో కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా ప్రముఖ హృదయ సంబంధ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ ఆదినారాయణ ప్రజలకు పరీక్షలు నిర్వహించి, మంచి ఆరోగ్యం పట్ల ఏ విధమైన శ్రద్ధ తీసుకోవాలో తెలియ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అద్దాల మాట్లాడుతూ "ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 17న జరుపుకునే ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం, ఆరోగ్య సంరక్షణలో రోగి భద్రత యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందనీ, రోగి భద్రతను మెరుగుపరిచే ప్రయత్నాలలో అవగాహన పెంచడం మరియు ప్రతి రోగికి భద్రతను నిర్ధారించడం ఆరోగ్య సంరక్షణలో కీలకమైన అంశం అని, ఇది రోగి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై నమ్మకాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తోందని అన్నారు. ఈ సంవత్సరం యొక్క థీమ్ "ప్రతి నవజాత శిశువు మరియు ప్రతి బిడ్డకు సురక్షితమైన సంరక్షణ" ఈ థీమ్‌తో పాటు "ప్రారంభం నుండి రోగి భద్రత!" అనే నినాదం కూడా ఉందని, ఇది శిశువుల ఆరోగ్య సంరక్షణలో నివారించగల హానిని తగ్గించడాన్ని నొక్కి చెబుతుందని అన్నారు. ఏ వైద్యుడైనా తన దగ్గరకు వచ్చిన వారికి నూటికి నూరు శాతం మంచి వైద్యం ఇవ్వాలని చూస్తారని తెలిపారు. డా ఆదినారాయణ మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు అనారోగ్యం వల్ల కాకుండా, సురక్షితం కాని ఆరోగ్య సంరక్షణ చర్యల వల్ల ఏర్పడే ముప్పుతో ఆందోళన చెందుతున్నారని, రోగి భద్రత అనేది కేవలం వైద్యపరమైన సంరక్షణ మాత్రమే కాదని, ఆస్పత్రులు, రోగులు, వారి కుటుంబాలు పంచుకునే నిబద్ధత అని అన్నారు. రోగి భద్రత అనేది కేవలం ఆస్పత్రుల బాధ్యత మాత్రమే కాదు.. ఇది ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, రోగులు, కుటుంబాల మధ్య ఒక భాగస్వామ్య ప్రయత్నం. ప్రతి రోగి ముఖ్యమైన సూచనలు అనుసరించాలి,. రోగి వైద్య చరిత్ర (ఇటీవల ఆస్పత్రుల సందర్శనలు, చికిత్సలు లేదా ఇన్ఫెక్షన్లు) గురించి డాక్టర్లకు తెలియజేయాలని, సంరక్షణ, మందులు, పరీక్ష ఫలితాల గురించి ప్రశ్నలు అడగడానికి సంకోచించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఏ సభ్యులు, టీం ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి అండగా శెట్టిబలిజలు

**మంత్రి సుభాష్ పై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు**


**బీసీ,శెట్టిబలిజల సంక్షేమానికి మంత్రి సుభాష్ కృషి**





**ద్రాక్షారామం, విశ్వం వాయిస్:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై అక్కసుతో అసత్య ప్రచారాలను చేయడంలో వైసీపీ నాయకులు విష వృక్షంగా తయారయ్యారని, వాస్తవాలు తెలుసుకోకుండా నిరాదార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని రామచంద్రపురం నియోజవర్గం లోని టిడిపి శెట్టిబలిజ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు, కే గంగవరం మండల మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రవికుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, శెట్టిబలిజల సంఘ నాయకులు వల్లు అర్జునరావు, వనుం వీరబ్రహ్మంలు బుధవారం ద్రాక్షారామంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శెట్టిబలిజల కుల ధ్రువీకరణ పత్రం విషయంలో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులు సవరిస్తూ మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని, ఈ విషయంపై అవగాహన లేకుండా వైసిపి నాయకులు కుల రాజకీయాలకు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి సుభాష్ చొరవతో సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి శెట్టిబలిజల కుల సర్టిఫికెట్ గతంలో మాదిరిగానే ఇచ్చేలా కృషి చేశారని, దీనికి శెట్టిబలిజలు అంతా ఆనందంగా ఉన్నారన్నారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ కి లేదని విమర్శించారు. మంత్రి సుభాష్ రాజకీయ ఎదుగుదలను చూసి, ఓర్వలేని తనంతో విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ గత ఐదేళ్లలో బీసీలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. 15 మాసాల తర్వాత రామచంద్రపురం గుర్తు వచ్చిందా అంటూ ఎద్దేవా చేశారు. రాజకీయ భవిష్యత్తు కోసం చెప్పే పస లేని మాటలు, ప్రవచనాలు, నటనలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని వేణు తెలుసుకోవాలన్నారు. త్వరలోనే బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న ప్రభుత్వం కృషి చేస్తుందని,
స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 34 శాతం ఉంటే దానిని వైసీపీ 24 శాతానికి తగ్గించి నేడు బీసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తు కుల రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.
బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ కేవలం తెలుగు దేశం పార్టీ అని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు పది శాతం అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఆదరణ పథకాన్ని కూటమి ప్రభుత్వం 1000 కోట్లతో పున ప్రారంభించి బీసీలకు అండగా నిలబడిందన్నారు. కూటమి ప్రభుత్వానికి, మంత్రి సుభాష్ కు వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. మంత్రి సుభాష్ గొప్ప మానవతావాదిగా ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా ఎంతో మందికి సహాయం చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు, 120 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారని ప్రశంసించారు. నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు, మహిళల అభ్యున్నతి కోసం నైపుణ్య శిక్షణలు ఇస్తున్నారన్నారు. మంత్రి సుభాష్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని శెట్టిబలిజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీ జేఏసీ మండల నూతన చైర్మన్ , వైస్ చైర్మన్ ల ఎన్నిక



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలో బుధవారం ఎస్ ఎం ఎస్ హాస్టల్ లో ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆదివాసీ జేఏసీ సెంట్రల్ కమిటీ మెంబెర్ మడివి నెహ్రూ మరియు చింతూరు జేఏసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతూరు మండల ఆదివాసీ జేఏసీ కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగింది. చింతూరు మండల ఆదివాసీ జేఏసీ చెర్మన్ పొడియం. రామకృష్ణ, వైస్ చెర్మన్ కుంజా శ్రీను, కాక సీతారామయ్య, గోరేం రాఘవయ్య, కారం చందు, ఎన్నుకోవడం జరిగింది. అలాగే చింతూరు జేఏసీ మండలం కమిటీ సభ్యులుగా పద్దం అర్జున్,సోయం మహేష్, తుర్రం వెంకటనారాయణ,తుర్రం సీతారామయ్య, తుర్రం నీలయ్య, తుర్రం మూర్తి, తుర్రం రమేష్, మడివి రాజు, సభ్యులును ఎన్నుకోవడం జరిగింది.

## గన్నవరం లో ఘనంగా మోదీ 75వ జన్మదిన వేడుకలు....

**సెవా పక్వాడా పక్షోత్సవాలు**



**ఎటపాక విశ్వం వాయిస్ న్యూస్:** ప్రధాని మోదీ 75 వ జన్మదిన వేడుకలు గన్నవరం గ్రామం లో జిల్లా కార్యదర్శి మోదుగు పెరమ్మయ్య,జిల్లా నాయకులు బొల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం వారు ప్రధాని మోది జి ఎస్టీ స్లబులు తగ్గించినందుకు మోది పూటోకి కూటమి నాయకులు అందరూ పాలాభిషేకం చెయ్యటం జరిగింది అనంతరం బీజేపీ జాల్లా కార్యదర్శి మోదుగు పెరమయ్య మాట్లాడుతూ మోదీ నాయకత్వం లో దేశం ఎంతో పురోగతి చెందిందన్నారు.మోదీ ప్రధానమంత్రి పదవి చేపట్టిన దగ్గర నుంచి భారతదేశం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు మన ప్రదాన మంత్రి మోది నాయకత్వంలో, భారతదేశం ప్రపంచ వేదికపై ఒక ముద్ర వేస్తోంది. అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యం వైపు స్థిరంగా ముందుకు సాగుతోందన్నారు అలాగే భారతీయ జనతా పార్టీ కెంద్ర రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మోది పుట్టినరోజు సందర్భంగా సేవా పక్వడ్ కార్యమాలను 17వ తారీఖునుండి అక్టోబర్ 2వ తారీఖు వరకు సేవ కార్యక్రమాలు అమ్మ లాంటి చెట్లు నాటడం ఎదుటివారు ప్రాణాలను కాపాడె రక్తదానం లాంటి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నాయకులు మరియు కార్యకర్తలకూ తెలియపరచటం జరిగినది ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గంధం జయమ్మ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు చింతా దుర్గా రావు సివియర్ నాయకులు పులుసు పుల్లారావు, కుటమినాకులు ముల్లిశెట్టి శివాజీ,,ఎసుపాక బాలాజీ శ్రిను రాంబాబు నాగేశ్వరరావు వినోద్ రమణయ్య మోది అభిమానులు పాల్గొన్నారు.



# గాయపడిన సింహం చాలా ప్రమాదకమైనది

**- ఎంపి మిథున్ రెడ్డితో వైసిపి ముఖ్యనేతల ములాఖత్**
**- మీడియాతో మాట్లాడిన కాకాని, గొల్లపల్లి,కాటసాని**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గర్జించే సింహం కన్నా గాయపడిన సింహం చాలా ప్రమాదకరమయినదని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.మద్యం ముడుపుల కేసులో అరెస్ట్ అయ్యి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న ఎంపీ మిధున్ రెడ్డితో కాకాని గోవర్ధన్ రెడ్డి,మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు,మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కలిశారు.అనంతరం కాకాని మాట్లాడుతూ మిథున్ రెడ్డి ఆరోగ్యంగా ధైర్యంగా ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో నారా వారి రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. ఎవర్నిని జైల్లో పెట్టాలో ఎన్ని రోజులు ఉంచాలో, తమ మీడియా ద్వారా ఎవరి పై బురద చల్లాలో అనే ఉద్దేశంతోనే రాష్ట్రంలో కూటమి పాలన జరుగుతుందన్నారు. వారు ఎన్ని కుట్రలు చేసినా మాకున్న మానసిక స్థైర్యం ఏమాత్రం సడలిపోదన్నారు.15 నెలల చంద్రబాబు పాలనలో ఎక్కడలేని కేసులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1995లో సిబీఎన్ ని చూస్తారని ఆయనే అంటున్నారని, అప్పుడు ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు అందరికీ తెలుసని విమర్శించారు.ఆకాశం పై ఉమ్ము వేస్తే అది వారి ముఖంపైనే పడుతుందన్న విషయాన్ని చంద్రబాబు, లోకేష్ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూటమిని మట్టి కరిపించటం ఖాయమన్నారు.త్వరలో కూటమి నాయకులు జగన్ 2.0 చూడబోతున్నారని అన్నారు.మిథున్ రెడ్డిని జైల్లో పెట్టినా తమ లక్ష్యం ఆగదని తెలిపారు. వైఎస్ఆర్సిపి హయాంలో ఏ రోజైనా రైతులు విత్తనాలు, యూరియా కోసం రోడ్డు ఎక్కిన పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు.50% పైగా ప్రైవేట్ వ్యక్తులకు ఎరువులు ఇచ్చేసారని బ్లాక్ మార్కెట్ కు




తరలిస్తున్నారని ధ్వజమెత్తారు.దొడ్డి దారిన యూరియాను ఎందుకు బయటకు పంపిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబువి దొంగ ప్రమాణాలని, రెండు కళ్ళ సిద్ధాంతం అనుసరిస్తారని అన్నారు. చంద్రబాబు తొలి నుంచి రైతు వ్యతిరేకి అని విమర్శించారు.

**మెడికల్ కాలేజీల్లో ఎక్కడో**

నిర్మాణంలో ఉన్న భవనాలు చూపించి పూర్తి కాలేదు అని చెప్పటం దారుణం కాదా అన్నారు.మెడికల్ కాలేజీలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకుండా కమిషన్లకు కక్కుర్తి పడి ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 1985 నుంచి రాజకీయాల్లో ఉన్నామని ,ఇంత దారుణమైన పరిస్థితి ఎప్పుడూ చూడలేదన్నారు.సంబంధం లేకపోయినా వైఎస్ఆర్సిపి నేతలను కేసుల్లో ఇరికిస్తున్నారని,ప్రస్తుత ప్రభుత్వం ఏరకంగా అధికార దుర్వినియోగం చేస్తుందో కచ్చితంగా పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.పెద్దిరెడ్డి పై కోపంతో మిథున్ రెడ్డిని అరెస్టు చేయటం దారుణం కాదా అని ప్రశ్నించారు.

ఇప్పటికైనా టిడిపి నేతలు తమ ఆలోచనలు మార్చుకోవాలని అన్నారు.ఉల్లికి గిట్టుబాటు ధర రాకపోవడంతో కర్నూల్లో రైతులంతా రోడ్డు ఎక్కారని,2019 నుంచి 24 వరకు ఏ రైతు ఎరువులు విత్తనాల కోసం రోడ్డు పైకి బయటకు రాలేదన్నారు. కడుపులు కొట్టే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ఆయన తీరు వల్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ సామాజిక పోరాటాలు చేసిన నాయకులను జైల్లో కలిశామని అన్నారు.మిథున్ రెడ్డికి సక్రమంగా భోజనం అందించే సదుపాయం కూడా కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. పార్లమెంట్ మెంబర్ గా ప్రత్యేక సదుపాయాలు ఉన్నా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.వై కేటగిరి లో ఉన్న నాయకుని పట్ల వ్యవహరించే తీరు రేపు కోర్టులో తేలుతుందన్నారు.కనీస సదుపాయాలు కూడా జైలు అధికారులు అమలు చేయడం లేదన్నారు.మిథున్ రెడ్డి పై మోపినవన్నీ ఆధారాలు లేని అభియోగాలని,పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టాలనే ఆలోచనతోనే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం త్వరలోనే మూల్యం చెల్లించుకుంటుందన్నారు.మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రజలకు అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని ఉద్యశంతో గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడం సమంజం కాదన్నారు.పిపిపి విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు.విద్యార్థి , యువజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 19న ఛలో మెడికల్ కాలేజ్ అనే నినాదంతో ఉద్యమిస్తామన్నారు.

# మాలలకు నష్టం కలిగించే ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి.

**ఎస్సీ వర్గీకరణతో మోడీ దళితుల ఐక్యతపై చేస్తున్న రాజకీయ కుట్ర..**
**వర్గీకరణ వెంటనే రద్దు చేయాలి**
**జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్ డిమాండ్**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మాలలకు నష్టం కలిగించే వర్గీకరణ వెంటనే రద్దు చేయాలి,మోడీ ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త%శీ%గా చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర చేస్తున్నారని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్ ఆరోపించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్గీకరణ మాలలకు నష్టం కలిగించే వర్గీకరణ వెంటనే రద్దు చేయాలని డిమాఃడ్ చేశారు.అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్ట మొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోడీ చేశారని ఆయన మండిపడ్డారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతుందని, వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను మోడీ దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని




ఆయన ప్రశ్నించారు.అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని నిలదీశారు.ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగ పెచుకుంటే, మాలల హోల్సేల్ మేనమామ జగన్ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదని ఆయన విమర్శించారు.ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయాయి కదా, ఇక చేసేదేముందని అనుకోవద్దని, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనని రత్నాకర్ అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయమని, చెంచ గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన కోరారు.రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులారా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు, ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రావాలని,తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కోనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉందని, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మాల కులం ఉనికిని కోల్పోయామని డాక్టర్ రత్నాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే మాలలంతా ఐక్యంగా శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని రత్నాకర్ పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో మాలమహానాడు నాయకులు గోడపాటి వెంకటేశ్వరరావు, మద్రి పుష్ప రాజ్,కీర్తి నాయుడు, చిత్తూరు సుమన్,కొప్పుల ప్రేమ్ బాబు,నెల్లి సూరిబాబు, నూకతాటి గౌతం,వీడూరి గంగరాజు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమశాఖ హెచ్ ఓ డబ్ల్యూలకు ఘన సత్కారం..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల అభివృద్ధి కి కృషి చేసిన హెచ్ ఓ డబ్ల్యూస్ లకు అవార్డు లు రావడం అభినందనీయ మని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కొనియాడారు. ఈమేరకు వై.జంక్షన్లో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నెంబర్ వన్ లో జిల్లా సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారుల సమావేశం బుధవారం జరిగింది.జిల్లా ఎస్సీ సంక్షేమ,సాధికారిక అధికారి ఎండి గాయజుద్దీన్ అధ్యక్షత వహించి మాట్లాడారు.తూర్పు గోదావరి జిల్లాలో గల సాంఘిక వసతి గృహ విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసిన వసతి గృహ అధికారులకు జిల్లా స్థాయిలో ఇటీవల జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో అవార్డులు లభించాయన్నారు. వారి చేసిన కృషికి ఈ అవార్డులు ప్రతిభింబమన్నారు. మిగిలిన అధికారులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని



పిలుపు నిచ్చారు. అదేవిధంగా జిల్లా సాంఘిక సంక్షేమ ఉద్యోగుల కృషి ఫలితముగా స్వతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అన్ని శాఖల శకటాలలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ శకటమునకు తృతీయ బహుమతి రావడం అభినందనీయ మని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారి ఎండి గాయాజుద్దీన్ ను జిల్లా సాంఘిక సంక్షేమ ఉద్యోగులు అందరూ ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉద్యోగులు టి సుబ్బలక్ష్మి, జి. రాజమణి, సీనియర్ అసిస్టెంట్ మూర్తిని సాంఘిక సంక్షేమ అధికారి మరియు ఎస్సీ ఎస్టీ ఉద్యోగ నాయకులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి,ఆఫీస్ సూపరింటెండెంట్ ఎం. బాబీ, సాంఘిక సంక్షేమ అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎం. సందీప్, పి ఎన్ వి సత్యనారాయణ, ఎన్. మేరీ మాత, యూనియన్ ప్రెసిడెంట్ ముప్పిడి రాజు, కుంచే దానబాబు, ఇసుకపట్ల రాజేష్,గొర్రెల రామకృష్ణ,పి.ప్రభావతి ఎండి భాష,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి కార్పొరేట్ (క్రికెట్)కప్-2025 లోగో ఆవిష్కరణ

**3 గ్రూపుల్లో తలపడుతున్న 15 టీంలు**
**టీంల డ్రా తీసిన ప్రధాన స్పాన్సర్,సోనస్ సాఫ్టేవేర్ సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము**

**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రిలో భారీ స్థాయిలో రాజమండ్రి కార్పొరేట్ (క్రికెట్)కప్-2025 ను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కప్ నిర్వహణ ప్రధాన స్పాన్సర్ సోనస్ సాఫ్టవేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు,సీఈవో డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము చెప్పారు.స్థానిక షెల్టాన్ హెూటల్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కప్ లోగోనుఆవిష్కరించారు.అలాగే టీంల డ్రా తీసి మూడు గ్రూపులుగా విభజించారు. ఈ పోటీలు ఎస్వీ గ్రౌండ్ లో జరుగుతాయని నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము మాట్లాడుతూ ఈ పోటీలో 15 టీంలు తలపడుతున్నాయని చెప్పారు.వచ్చే ఏడాది నెక్స్ట్ లెవెల్ లో 20 టీంలతో నిర్వహిస్తామని ప్రకటించారు.తనకు చదువుకునే రోజుల నుంచి క్రీడలు అంటే చాలా ఇష్టమని,అందుకనే క్రీడలను క్రీడాకారులను ప్రోత్సాహిస్తామని ఆయన అన్నారు.క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యానికి దోహదపడతాయని,క్రీడాకారులు మంచి ఫిట్ నెస్ కలిగి ఉంటారని ఆయన అన్నారు.తాను అమెరికా లో సంస్థను నిర్వహిస్తున్నా తన సొంత ఊరు రాజమండ్రిలో కూడా ఈ సంస్థ బ్రాంచి




ఏర్పాటు చేసి పేద వర్గాలకు చెందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము చెప్పారు. తాను క్రీడాకారులను, కళాకారులను ప్రోత్సాహిస్తానని చెప్పారు. సినిమాలు కూడా నిర్మిస్తున్నట్లు డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము తెలిపారు.ఒక సినిమా నిర్మిస్తే నాలుగు వేలమందికి ఉపాధి కలుగుతుందని ఆయన అన్నారు.నవంబరులో జరిగే ఫైనల్ మ్యాచ్ కు తాను అమెరికా నుంచి వస్తానని ఆయన తెలిపారు.నిర్వాహకుడు బాలాజీ, కార్పొరేట్ సంస్థల నుంచి క్రికెట్ టీం కెప్టెన్లు హాజరయ్యారు.

**పూల్,ఎలో:**




ఎన్.కె.వారియర్స్., యుబిఐ(యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా),ఎస్పీ. ఎలెవన్ (పోలీసు),ఆర్ జి.ఎల్.(ఎన్జీవోస్), ఈస్టు గోదావరి టైటాన్స్ (ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్).

**పూల్,బిలో:**

ఎయిర్ పోర్టు వారియర్స్, ఇన్సూరెన్స్ ఎలెవన్, ఓఎన్జీసీ లెజెండ్స్,ఎస్.బి.ఐ. స్టార్స్,సోనస్ సాఫ్టేర్.,

**పూల్,సి లో:**

ఈస్ట్రన్ పవర్, కలెక్టర్స్ ఎలెవన్,సిఏ స్పార్టన్స్,అడ్వకేట్స్ ఎలెవన్,జియో వారియర్స్ ఉన్నాయి.

## 19న ప్రేక్షఖుల ముందుకు మైథలాజికల్ చిత్రం “వీర చంద్రహాస”

**- నిర్మాత డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము వెల్లడి..**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కన్నడలో సూపర్ హిట్గా నిలిచి 100 రోజుల ప్రదర్శించబడిన వీర చంద్రహాసను ఈనెల 19న తెలుగు ప్రేక్షల ముందుకు తీసుకువస్తున్నామని ఆ చిత్ర నిర్మాత, సోనూస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు, సిఇవో డాక్టర్ జేమ్స్ వాట్ కొమ్ము వెల్లడిరచారు. స్థానిక




షల్టన్ హెూటల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జేమ్స్ వాట్ మాట్లాడుతూ గతంలో తాను నిర్మించిన ‘ఆర్టిస్ట్’చిత్రానికి మంచి పేరొచ్చిందన్నారు. త్వరలోనే ఈ చిత్రం ఓటిటి ప్లాట్ఫాంకు రానుందన్నా రు.కన్నడంలో సూపర్ హిట్ అయిన వీర చంద్రహాసను మన తెలుగుప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతో ఎంవి రాధాకృష్ణతో కలిసి దీనిని తెలుగులో విడుదల చేస్తున్నామన్నారు. అమెరికాలో ఈ చిత్రాన్ని 18వ తేదీన ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తున్నామ న్నారు.కెజిఫ్, సలార్ వంటి భారీ చిత్రాలకు సంగీతం సమకూర్చిన రవి బస్రూర్ ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు,సంగీతం అందించా రని తెలిపారు.ఈయన కన్నడంలో రూపొందించిన 6చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయన్నారు. యక్షగానం కళాకారుల జీవితం ఆధారంగా మైథలాజికల్ చిత్రంగా వీరచంద్రహాసను రూపొందించడం జరిగిందన్నారు.శివరాజ్ కుమార్ ప్రధాన పాత్ర పోషించిన, ఈ చిత్రంలో కెజిఎఫ్, సలార్ చిత్రాల్లో నటించిన నటులు కనిపిస్తారని తెలిపారు. ఒక చిత్రం నిర్మాణం ద్వారా 4వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వచ్చేనెలలో మరో చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామ న్నారు. పెద్ద నటులతో కాకుండా కంటెంట్ ఉన్న చిత్రాలను రూపొందించా లన్నది తన ఫ్యాషన్ అన్నారు.ఓటిటి వల్ల కొన్ని చిత్రాలు ఫ్లాప్ అయినప్పటికీ ఓటిటి రైట్స్ వల్ల నష్టాల నుండి బయట పడుతున్నాయన్నారు.

## పరిశోధన టీమ్‌కు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు.

– ఏపీ ఆదివాసీ జేఏసీ,

**దేవీ పట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 14వ తేదీన ది సోమ్ ట్రైబల్ లీడర్షిఫ్ జాతీయ పరిశోధన టీమ్ పెద్ద భీం పల్లి 2,మరియు ఆర్అండ్ఆర్ కాలనీ పెద్ద భీం పల్లి 3 కొండ మొదలు కాలనీ సందర్శించించి ప్రజలతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాటం జరిగిందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షులు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా మాజీ



అధ్యక్షులు,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లంశేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీ పట్నం మండలం ఇందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద భీం పల్లి 2,మరియు పెద్ద భీం పల్లి 3 ఆర్అండ్ఆర్ కాలనీలో నివాసముంటున్న పోలవరం నిర్వాసితులతో ది సోమ్ ట్రైబల్ లీడర్షిఫ్ జాతీయ పరిశోధన టీమ్ స్వయంగా మాట్లాడి కొత్త విషయాలు తెలుసుకునేందుకు సహకరించిన అధికారులకు ప్రజా ప్రతినిధులకు,పెసా గ్రామ కమిటీ వైస్ చైర్మన్,కార్యదర్శిలకు,వివిధ ఆదివాసీ సంఘాల నాయకులకు,కొండ మొదలు గ్రామ ప్రజలకు,పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు,ప్రజలకు,రాజకీయ పార్టీల నాయకులకు మరియు మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షులు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షులు,ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెల్లం శేఖర్ తెలిపారు.

## పరిశుభ్రత కోసం శ్రమదానం చేయండి

**- పరిశుభ్రత..మనిషి ఆరోగ్యానికి,సమాజానికి మేలు..**
**- నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** “ స్వచ్ఛత హీ సేవ” కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ పరిశుభ్రత... మనిషి ఆరోగ్యానికి, సమాజానికి ఎంత ముఖ్యమో మనందరికి తెలిసిందే. మన దేశంలో పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు మన ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ‘స్వచ్ఛ భారత్ మిషన్’ క్రింద, ‘స్వచ్ఛతా హీ సేవా’ ఉద్యమం ప్రతి సంవత్సరం ఈ రోజు మొదలుకొని అక్టోబర్ 2 వరకు నిర్వహించబడు తుందన్నారు.ఈ ఉద్యమం ద్వారా ప్రజలందరికీ పరిశుభ్రతపై అవగాహన పెంచడం, ఆచరణలోకి తీసుకురావడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ కాలంలో, జాతీయ స్థాయిలో శ్రమదానం, ప్లాగింగ్ డ్రైవ్స్, స్కూల్స్, పార్కులు, మార్కెట్ %ఇఇఇ% పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఇది మనందరితో కలిసి చేసే ఉద్యమం. మన పరిసరాలు ‘సంపూర్ణ పరిశుభ్రంగా మారాలనుకుంటే, ప్రతి ఒక్కరికీ పరిశుభ్రతపై అవగాహన ఉండాలని, మన ఆచరణలోనే దేశాభివృద్ధి. మహాత్మా గాంధీ కలలుగన్న భారత్ నిజంగా పరిశుభ్రంగా ఉండాలి అంటే, ఈ ఉద్యమంలో మనమందరం కలసి ముందుకు సాగాలన్నారు. చివరిగా, ‘అన్నదానం చేయడమే కాదు, పరిశుభ్రత సేవ చేయడం కూడా భారీ సేవ.’ ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి, ఒక రోజు, ఒక గంట పరిశుభ్రత కోసం శ్రమదానం చేయాలని, మన వారసత్వాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతా మన సేవ, మన బాధ్యత. దేశం, గ్రామం, కుటుంబం ఇవన్నీ పరిశుభ్రంగా ఉండాలని, అందరూ చేతులు కలుపుదాం... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కీర్తి చేకూరి ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. బొమ్మూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలుసుకుని పుష్ప గుచ్చెం అందజేయడం జరిగింది.



# మార్పు అవసరమే.. అసాధ్యమేమీ కాదు

దేశ రాజకీయ వ్యవస్థలో మార్పులు అవసరమని భారతీయులు భావిస్తున్నట్లు 'ప్యూ రిసెర్చ్ సెంటర్' తాజాగా నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. మొత్తం 25 దేశాల్లో ఒక్క భారతీయులు మాత్రమే రాజకీయ వ్యవస్థలో మార్పును కోరుకుంటూనే.. ఆ మార్పులు జరుగుతాయన్న నమ్మకాన్ని కూడా ప్రబలంగా వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ప్రజలు రాజకీయ వ్యవస్థలో ప్రక్షాళనను కోరుకుంటున్నారని, అయితే ప్రక్షాళన జరగటంపై సందేహాలు వ్యక్తం చేశారని 'ప్యూ' తెలిపింది.

ప్రపంచ వ్యాప్తంగా భారత్, అమెరికా, కెనడా, గ్రీస్, ఫ్రాన్స్, స్పెయిన్, యూకే, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్ వంటి 25 దేశాలలో 'ప్యూ' నిర్వహించిన ఈ సర్వేలో 50 శాతానికిపైగా ప్రజలు తమ దేశ రాజకీయ వ్యవస్థలో మార్పులు లేదా పూర్తి సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. ఇదే అభిప్రాయాన్ని సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 70 శాతానికిపైగా వ్యక్తం చేశారు. 2025 జనవరి 8 – ఏప్రిల్ 26 మధ్య 'ప్యూ' ఈ సర్వేను నిర్వహించింది. సర్వే కోసం 28,333 మంది అభిప్రాయాలు సేకరించింది.



### మార్పుపై మనవాళ్లు
భారీ మార్పు అవసరం అన్న భారతీయులు 37 శాతం మంది కాగా, మొత్తం అంతా మారిపోవాలి అన్నవాళ్లు 34 శాతం మంది. అసలు మార్పే అవసరం లేదన్నవారు 9 శాతం మంది, చిన్నచిన్న మార్పులు అవసరం అన్నవారు 16 శాతం మంది. రాజకీయ వ్యవస్థ మారుతుందని 59 శాతం మంది భారతీయులు నమ్ముతుండగా, 10 శాతం మంది తమకు అలాంటి నమ్మకం లేదని తెలిపారు. 25 శాతం మంది కొద్దిపాటి మార్పులు చేస్తే బాగుంటుందని / అసలు మార్పులే అవసరం లేదని అన్నారు.

### కొన్ని దేశాల్లో పెదవి విరుపు
రాజకీయ వ్యవస్థలో మార్పులు జరిగే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు వివిధ దేశాల ప్రజలు వేర్వేరుగా సమాధానాలు ఇచ్చారు. ఉదాహరణకు, దక్షిణ కొరియా వాసుల్లో 87 శాతం మంది రాజకీయ సంస్కరణలు అవసరమని చెప్పినప్పటికీ, అవి జరుగుతాయన్న నమ్మకం తమకు లేదని అన్నారు. మొత్తం 25 దేశాల్లో ఒక్క భారతీయులు మాత్రమే రాజకీయ వ్యవస్థలో మార్పును కోరుకుంటూనే, ఆ మార్పులు జరుగుతాయన్న నమ్మకాన్ని కూడా ప్రబలంగా వ్యక్తం చేశారు.

### నాయకులపై సానుకూలత
ప్రపంచ దేశాలన్నిటిలోనూ నాయకులపై సానుకూల భావనే కనిపించింది. భారతీయులు కూడా %-% తమ దేశ రాజకీయాల్లో వ్యవస్థాగత మార్పులు అవసరం అంటూనే, తాము ఎన్నుకున్న నాయకుల వ్యక్తిత్వాల పట్ల ఎక్కువగా సదభిప్రాయాలనే వ్యక్తం చేశారు. ఎంపిక చేసిన ఐదు రకాల గుణగణాలు (నిజాయితీ, ప్రజావసరాలను అర్థం చేసుకోవటం, సమస్యలపై దృష్టి పెట్టటం, నైతిక ప్రవర్తన, యోగ్యతలు).. తమ నాయకులలో అవి ఉన్నదీ లేనిదీ గుర్తించమని 'ప్యూ' సర్వే అడిగినప్పుడు ఎక్కువమంది సానుకూలంగా స్పందించారు.

### భారతీయులదీ అదే తీరు
భారతీయులు తాము ఎన్నుకున్న నాయకుల వ్యక్తిత్వంపై పూర్తి వ్యతిరేకంగా లేరు. 33 శాతం మంది తమ నాయకులు నిజాయితీకి, 31 శాతం మంది ప్రజావసరాలను అర్థం చేసుకునే నైజానికి, 27 శాతం మంది ప్రజా సమస్యలపై పెడుతున్న దృష్టికి, 27 శాతం మంది నైతికతకు, 23 శాతం మంది యోగ్యతలకు పాజిటివ్ రేటింగ్ ఇచ్చారు.

### మనకు నమ్మకం ఎక్కువే
రాజకీయ వ్యవస్థలో సమూల మార్పులు అవసరమని చెప్పిన దేశాల్లో నైజీరియా మొదటి స్థానంలో (51 శాతం)లో ఉండగా, దక్షిణ కొరియా రెండో స్థానంలో (43 శాతం), ఇండియా మూడో స్థానంలో (34) ఉన్నాయి. 7 శాతంతో స్వీడన్ చివరి స్థానంలో ఉంది. ఎప్పటికైనా మార్పులు జరుగుతాయన్న నమ్మకం ఉన్న దేశాల్లో ఇండియా, కెన్యా రెండూ సమానంగా (59 శాతం) ప్రథమ స్థానంలో ఉండగాబీ మార్పులు జరుగుతాయన్న నమ్మకం లేని దేశాల్లో ఇండియా (10 శాతం) ఆఖర్న, గ్రీసు మొదట (68 శాతం) ఉన్నాయి. ఇక నేతల వ్యక్తిత్వాలు, సామర్థ్యాలపై నమ్మకం ఉన్న ఆసియా%–%పసిఫిక్ దేశాలలో 28 సగటు శాతంతో ఇండియా నాలుగో స్థానంలో ఉంది. మొదటి మూడు స్థానాల్లో వరుసగా ఆస్ట్రేలియా (41 శాతం), దక్షిణ కొరియా (34 శాతం), ఇండోనేషియా (31 శాతం) ఉన్నాయి.

# అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ

న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.




బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..

సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్‌లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.

ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు. బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.

వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి, సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు.

ఔఇఖ–2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్–ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్‌మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబ డుతుంది. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.

అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.

పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు. పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.

గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్‌మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.

నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.

రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360–డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔఇఖ–2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష–కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

# అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ**

తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు



నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది.అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అతెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఅఅ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు.

## మరింత ఉత్సాహంతో పనిచేస్తా..

ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దేశవిదేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ధన్యవాదాలు తెలుపుతూ మోదీ ట్వీట్ చేశారు. 'జనశక్తికి కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' కలను సాకారం చేసే దిశగా మరింత ఉత్సాహం, అంకితభావంతో పనిచేయాలని సంకల్పించినట్లు తెలిపారు. తన పుట్టిన రోజు నేపథ్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైనవారిని అభినందించారు. "దేశవిదేశాల నుంచి అందిన శు భాకాంక్షలు, ఆశీర్వాదాలు, ఆప్యాయతతో కూడిన సందేశాలతో ఉప్పొంగిపోయాను. ఈ అనురాగం ఎంతో ప్రేరణగా నిలుస్తోంది. కేవలం నా ఒక్కడికే కాకుండా.. మెరుగైన భారత నిర్మాణం కోసం మనమంతా కలిసి చేస్తున్న పనులకు దీవెనగా భావిస్తున్నాను. మరోవైపు.. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది. సానుకూల దృక్పథం, ఆశావాదంతో అన్ని సవాళ్లను అధిగమించేందుకు ధైర్యాన్ని అందిస్తోంది. 'వికసిత్ భారత్' కలను సాకారం చేసేందుకు మరింత శక్తి, అంకితభావంతో పనిచేయాలని నిశ్చయించుకున్నాను. అందరికి మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జన్మదినం పురస్కరించుకుని ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ సహా వివిధ దేశాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, సినీ నటులు, వివిధ రంగాల ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. ఆయా రాష్ట్రాల్లో పెద్దఎత్తున సేవా కార్యక్రమాల నిర్వహణతోపాటు వివిధ పథకాలకు శ్రీకారం చుట్టారు.

## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు



ఇంటర్నెట్ డెస్క్: ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. "చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

**ఢిల్లీ**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అనేది భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఒక పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరం. పేపర్ బ్యాలెట్ విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన ఈ వ్యవస్థపై రాజకీయ పార్టీల అభ్యంతరాల సంగతి తెలిసిందే. అయితే అవకతవకలకు ఎలాంటి తావు లేదంటూ ఈవీఎంలను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో.. బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫోటోలు ఏర్పాటు చేయనుంది. ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్ ఉంచనున్నారు. బిహార్ ఎన్నికల నుంచి ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించనుంది. కాగా, దేశవ్యాప్తంగా పలు లోక్‌సభ నియోజకవర్గాల్లో లక్షలాది ఓట్లను తొలగించి పరోక్షంగా ఓటుహక్కును అపహరించారన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానే శ్రీకుమార్ ఇటీవల తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. "ఆయన ఆరోపణల మేరకు ఓటు చోరీపై ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలి. లేని పక్షంలో దేశప్రజలకు తక్షణం క్షమా పణ చెప్పాలి" అంటూ డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చేపట్టిన ఓటు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా సాగుతోందని సీఈసీ చెప్పారు. దీనిపై కొన్ని విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయన్నారు. శాశ్వత స్థిరనివాసంలో ఒకటి, వేరే ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల మరోటి... ఇలా కొందరికి రెండు ఓటర్ గుర్తింపు కార్డులు ఉండొచ్చు. ఇలాంటి తప్పిదాలను సరిచేసేందుకు పోలింగ్ యంత్రాంగం కృషి చేస్తోందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## బలపడుతున్న రూపాయి

**ముంబై**

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలను నమోదు చేసింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో, రూపాయి మారకం విలువ రెండు వారాల్లో తొలిసారిగా 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.మంగళవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి 7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, ఈరోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టి చూస్తే దేశం మాంద్యం ముంగిట ఉందని ఆయన విశ్లేషించారు.ఈ సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.విశ్లేషకుల అంచనా ప్రకారం, రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి మరింత బలపడితే, 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా, బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 0.20 శాతం తగ్గి బ్యారెల్‌కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# విద్యార్థుల పూర్తి ఫీజు బకాయిలు
# రు.800 కోట్లు వెంటనే విడుదల చేయాలి

**రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్**



**హైదరాబాద్ :** కళాశాలల బంద్ విరమణ సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 8 వేల కోట్లు బకాయిలు ఉంటే, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం సరికాదని 600 కోట్లు ఏమూలలకు సరిపోతాయని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రశ్నించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేశ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వగిళ్ళ సతీష్ అధ్యక్షత జరిగిన మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఒక్కొక్క కాంట్రాక్టర్కు 6, 7 కోట్లు ఏక కాలంలో చెల్లిస్తూ, చదువుకునే 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజుల రీయంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు ఇవ్వడానికి అవరోధం ఏమిటని ఆయన నిలదీశారు. అనేక ఇతర పథకాలకు ఉదారం బడ్జెట్ కేటాయిస్తూ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకాలకు బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. మూసి సుందరీకరణకు లక్షా 50 వేల కోట్లు, ఫోర్త్ సిటికి లక్ష కోట్లు కేటాయిస్తామని సిఎం రేవంత్రెడ్డి ప్రకటించారని, కాని విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యను నిర్లక్ష్యం చేయడమేనని విమర్శించారు. దీని వెనుక బిసి, ఎస్సీ, ఎస్టీ 1 విద్యార్థులు చదువుకోరాదనే కుట్ర, అసూయ, ద్వేషం, ఓర్వలేని తనం, దుర్బుంది దాగి ఉందని ఆరోపించారు. ఫీజుల బడ్జెట్ చెల్లించక పోతే రాష్ట్రంలో యుద్ధమే కొనసాగుతుందని, దసరా తరువాత విన్నూత వద్దతిలో ఆందోళనలు కొనసాగిస్తామని, బడ్జెట్ విడుదల చేసేంతవరకు ఉద్యమాలు ప్రతి రోజు కొనసాగుతాయని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. విద్య రాజ్యాంగ బద్దమైన హక్కుని ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద కులాల అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ వథకాన్ని ప్రభుత్వం నీరుగార్చుతున్నదని, ప్రభుత్వం ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటునే అనేక పథకాలకు లక్షల కోట్లు దోరికన చోటల్లా అప్పులు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యకు మాత్రం కేవలం 600 కోట్లు కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం సమంజనం కాదన్నారు. 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని, ఈ పథకం అమలుకు నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా ల్యాప్స్ చేసిందని, కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తున్నదని, వీటిని ఎం చేస్తున్నారని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ సమావేశంలో మణికంఠ ,మోడీ రాందేవ్ , లింగయ్య, రవికుమార్ యాదవ్, నిఖిల్, నరేష్ గౌడ్, కౌశిక్, శివ, లీలావతి తదితరులు పాల్గొన్నారు

# నేపాల్ తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమేస్తారు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ను మరోసారి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టార్గెట్ చేశారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేసిందన్నారన్నారు. తెలంగాణ లిబరేషన్ డే సందర్భంగా హైదరాబాద్లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపానికి నిరుద్యోగ యువతతో కలిసి నివాళులు అర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకో లేదని, యువతను మోసం చేసిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సంచలనాత్మకంగా మారాయికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, గ్రూప్-1, గ్రూప్-2 తదితర పోటీ పరీక్షల ద్వారా యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, కేవలం 50 వేల నియామకాలు మాత్రమే చేపట్టారని అన్నారు. “కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు వచ్చి మాకు న్యాయం జరుగుతుందని నిరుద్యోగులు భావించారు.. కానీ అనుకున్న స్థాయిలో 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు” అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల మంది ఉద్యోగాల కోసం కోరుకుంటున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతకు “నేను మీతో ఉంటాను, మీ కలలు, ఆశల కోసం మద్దతుగా నిలుస్తాను. మీరు నిరాశ పడకండి” అని హామీ ఇచ్చారు. “నిరుద్యోగులకు ఓ అన్నలాగా అండగా ఉంటాను” అని భరోసా ఇచ్చారు. టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని.. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవకతవకలు సరి చేయకపోతే యువత తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక జారీ చేశారు. “యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. నేపాల్లో యువత తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూల్చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యువతతో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ మనుగడ సాధించలేదు. నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయం” అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, ఉద్యోగాల భర్తీలో హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వానికి, రేవంత్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు నేరుగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. రాజగోపాల్ రెడ్డిపై తనకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. క్రమశిక్షణా కమిటీ సుమోటోగా తీసుకుంటుందేమోనన్నారు.

# మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ :** మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.స్వస్త్ నారి- స్వశక్త్ పరివార్ అభియాన్, 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో, ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల గురించి తెలిపే ఎన్సీపీ కార్డులను అందజేశారు.అనంతరం క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు వార్డులను సందర్శించారు. ఇక్కడ రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ ను పరిశీలించారు. సదరం సర్టిఫికెట్ల జారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గోగుల అటెండర్ ల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్ ను, క్యాంటీన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పార్టీ పేరు టీఆర్ పీ

**హైదరాబాద్ :** తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి ‘తెలంగాణ రాజ్యాధికార పార్టీ’ అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్లోని తాజ్ కృష్ణా హోటల్లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా పరిచయం చేశారు. పార్టీ జెండాను రెండు రంగులతో రూపొందించారు. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2021 డిసెంబర్ 7న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. 2023 నవంబర్ 8న మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే సమక్షంలో చేరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే, కులగణనపై దారుణమైన విమర్శలు చేయడంతో 2025 ఫిబ్రవర్ 5న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. తన కొత్త పార్టీ బీసీ సమాజాన్ని ఏకం చేసి, వారి రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం పోరాడే ప్లాట్ఫారమ్గా రూపొందించానని అంటున్నారు.బీసీల చేతిలో భూములు, సంపద మ, జకీయ అధికారం అమలు చేయడం లక్ష్యమని చెబుతున్నారు. “తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొచ్చామని బీసీలు ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడతాము.” అని ప్రకటించారు. అయితే మల్లన్న పార్టీ పెట్టడం ఇదే మొదటి సారి కాదు. 2023లో ‘తెలంగాణ నిర్మాణ పార్టీ’ పేరుతో కొత్త పార్టీ ప్రకటించారు, కానీ అది ముందుకు సాగలేదు. ఇప్పుడు బీసీ ఎజెండాతో కొత్తగా ప్రయత్నిస్తున్నారు. తీన్మార్ మల్లన్న రాజకీయంగా ముఖ్యమంత్రి స్థానాన్నిపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో బీసీ సంఘాల కోసం సభలు నిర్వహించారు. ఇప్పుడు నేరుగా పార్టీ పెట్టడం ద్వారా.. బీసీల్లోని అన్ని కులాలను ఏకంగా చేసి ఆయన రాజ్యాధికారం చేపట్టాలని అనుకుంటున్నారు.

## మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలి



**హైదరాబాద్ :** ;మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రధాని మోదీ గారి జన్మదిన సందర్భంగా బోయినపల్లి లో వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందేర్బంగా ఆతన మాట్లాడుతూ ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి రీసెర్చ్ పెరగాలి.ఈ కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారు. వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తా. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, నరేంద్ర మోడీ గారు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. జీనోం యుగంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనబడాలి. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకోవాలి. ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చునన్నారు..మోడీ ప్రధానమంత్రిగా 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిరంతరం పనిచేస్తున్నారు. 25 ఏళ్ల యువకుని వలె ఆలోచన చేస్తారు. జ్వరం వచ్చింది, మోకాళ్ళ నొప్పులు వచ్చాయి అని ఒక్క రోజు కూడా పడుకోకుండా 365 రోజులు పనిచేస్తున్నారు.మోడీ గారి హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు. పళ్ళు అమ్ముకొనేవారు కూడా డిజిటల్ పే మెంట్ చేస్తున్నారు. బిచ్చగాళ్ళ దగ్గర కూడా స్కానర్ కోడ్స్ పెట్టుకుంటున్నారు. మోదీ గారికి జన్మదిన పురస్కరించుకొని జరుగుతున్న ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను.ఇలాగే అనేకమంది ముందుకు వచ్చి సేవను అందించాలని కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేజర్ రాజ్ కుమార్, ఆఉఓ సంజయ్ సింగ్, కొల్లి నాగేశ్వరరావు, భానుక నర్మదా మల్లికార్జున, దీపికా, శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట :** పోలీస్ గౌరవ వందన స్వీకరించి జాతీయ పతాకవిష్కరణ గావించి ప్రజలనుదేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు. జై తెలంగాణబైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్న1948 ఆగస్టు 27 న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించము.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాంతెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతుంది.తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారు వారి త్యాగాలు అందరం గుర్తించాలి వారందరికీ ధన్యవాదాలు.2023 డిసెంబర్ 7 న మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయి.ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు ఇతర శాఖల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# కాఫీ రెగ్యులర్‌గా తాగడం మంచిదేనా?



కాఫీని ఇష్టపడని వారు ఎవరుంటారు. చాలా మందికి కాఫీ అంటే చాలా ఇష్టం.. ప్రతి రోజూ ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. మరీ ముఖ్యంగా కొంత మందికి ఉదయం లేచిన వెంటనే కప్పు కాఫీ తాగనిదే అసలు ఆ రోజే గడవనట్లు ఉంటుంది అంటుంటారు.ఇంకొంత మంది మధ్యాహ్నం తాగుతుంటారు. అయితే అసలు కాఫీ ఏ టైమ్ లో తాగాలి. కాఫీ అంటే చాలా మందికి ఇష్టం. కొందరు రోజులో ఒకసారి కాఫీ తాగితే, మరికొందరు కనీసం రోజులో రెండు లేదా మూడు సార్లు ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. అయితే తాజాగా కాఫీ గురించి వైద్యులు షాకింగ్ విషయాలు వెల్లడించారు. కాఫీ లో కెఫిన్ ఎక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే ఇది మన శరీరంలోకి వెళ్లడానికి దాదాపు 20 నిమిషాలు పడుతుందంట. అలాగే కాఫీ తాగడం వలన చురుకుదనం పెరగడమే కాకుండా అనేక ప్రయోజనాలు ఉన్నయాంట. అయితే కొంత మంది చాలా ఇష్టంగా మధ్యాహ్నం కాఫీ తాగుతుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిదే అంటున్నారు వైద్యులు. ఎందుకంటే. చాలా మందికి తిన్న తర్వాత ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కాఫీతో ద్రాక్షపండు, నారింజ వంటి సిట్రస్ పండ్లను కలపవద్దు. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే మీరు ఎప్పుడైనా ఎర్ర మాంసం తింటే, పొరపాటున కాఫీ తాగకూడదు. దీనివల్ల మాంసం జీర్ణం కావడం ఆలస్యం అవుతుంది. ఎర్ర మాంసం ఐరన్ శోషణలో కూడా సమస్యలు వస్తాయి. కాఫీ తాగడం వల్ల మైండ్ ఫ్రెష్‌గా ఉంటుంది. అంతే కాకుండా దాని వలన మూడ్ సెట్ అవుతుంది. మూడ్ ఆఫ్‌కు కాఫీ మంచి ఔషధంగా పని చేస్తుంది. చాలా మంది డల్‌గా ఉంటూ ఉంటారు. ఆ సమయంలో చిన్న కప్పు కాఫీ తాగినా కూడా మూడ్ సెట్ అవుతుంది. అంతే కాకుండా అది చాలా ఉత్సాహంగా ఉంటుందంట. కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ లేకుండా ఒక్క రోజు కూడా గడవదు. చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

.................................

# థైరాయిడ్ సమస్య ఉందా?



ఒక్కసారిగా బరువు పెరగడం లేదా తగ్గడం, తరచుగా జలుబు, దగ్గు రావడం, మొటిమలు, ఆందోళన.. ఇవి థైరాయిడ్ లక్షణాలు. థైరాయిడ్ సమస్యలు దీర్ఘకాలికంగా ఉంటాయి. థైరాయిడ్ బయటపడితే రోజూ మందులు వాడాల్సి ఉంటుంది. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి మందులు అవసరం. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి మందులు అవసరం. అయితే కేవలం మందులు మాత్రం తీసుకుంటే సరిపోదు. కొన్ని ఆహార జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న రోగులు అస్సలు తినకూడని 5 ఆహారాలు ఇవే. వీటిని తింటే తీసుకునే మందుల ప్రభావాన్ని కూడా పాడు చేస్తాయి. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు సోయా ఆహారాలకు దూరంగా ఉండాలని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది థైరాయిడ్ మందులు సరిగా పనిచేయకపోవడానికి కారణమవుతుంది. సోయాబీన్స్, సోయా పాలు, టోఫు వంటి వాటికి దూరంగా ఉండాలి. క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు థైరాయిడ్ మందుల ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఈ థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు క్యాబేజీ వంటి కూరగాయలకు దూరంగా ఉండాలి. ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన ఆహారాలు థైరాయిడ్ రోగుల్లో బరువును పెంచుతాయి. శారీరక సమస్యలను పెంచుతాయి. ఇటువంటి ఆహారాలలో ఉప్పు, చక్కెర అధికంగా ఉంటాయి. దీనివల్ల సమస్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు పోషకాహార నిపుణులు. మీకు థైరాయిడ్ ఉంటే స్వీట్లను తినడం మానుకోవాలి. మితంగా చక్కెర తినాలి. ఇవి థైరాయిడ్ సమస్యలున్న వారు బరువును మెయింటైన్ చేయడం కష్టతరం చేస్తాయి. కాబట్టి తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇవి తింటే మరిన్ని కొత్త సమస్యలు వస్తాయి. థైరాయిడ్ సమస్యలు ఉన్న వారు ఎక్కువగా కాఫీని తాగకూడదు. ఖాళీ కడుపుతో కాఫీ తాగ కూడదు. థైరాయిడ్ మందులు తీసుకునే అరగంట ముందు, తర్వాత కూడా కాఫీ తాగకూడదు. కాదని తాగితే సమస్య మరింత పెడుతుందని అంటున్న ఆరోగ్య నిపుణులు.

# ఈ మసాలా దినుసు తింటే ప్రాణాలకే రక్షణ!



శరీరంలోని కణాలు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఈ యాంటీఆక్సిడెంట్లు అడ్డుకుంటాయి. దానివల్ల శరీరంలో ఆక్సిడేటివ్ ఒత్తిడి తగ్గుతుంది. ఆక్సిడేటివ్ ఒత్తిడి అధికంగా ఉన్నప్పుడు దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అయితే, నల్ల మిరియాలు ఆ ఒత్తిడిని తగ్గించి, ఈ వ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడతాయి. నల్ల మిరియాలు మన రోజువారీ వంటగదిలో ఉండే ఒక సాధారణ మసాలా దినుసు. ఇది కేవలం ఆహారానికి ఘాటైన రుచి, మంచి వాసన ఇవ్వడానికి మాత్రమే కాకుండా, మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే పోషకం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. జీర్ణక్రియకు సహాయం: మిరియాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అవి కడుపులో హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఉత్పత్తిని పెంచుతాయి. అది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయం చేస్తుంది. ముఖ్యంగా, అవి ఇతర పోషకాలను శరీరం గ్రహించే సామర్థ్యాన్ని పెంచుతాయి. బరువు తగ్గడంలో కీలక పాత్ర: మిరియాలు ఆహారంలో కలిపినప్పుడు జీవక్రియను వేగవంతం చేస్తాయి. అది శరీరం నుంచి కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. దానివల్ల బరువు అదుపులో ఉంటుంది. దగ్గు, జలుబు నివారణ: మిరియాలలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అవి దగ్గు, జలుబు సమస్యలను తగ్గిస్తాయి. తేనెతో మిరియాల పొడి కలిపి తీసుకుంటే గొంతు నొప్పి, రొమ్ము పట్టే సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. మంట తగ్గించడం: మిరియాలలోని పైపెరిన్ కీళ్ల నొప్పులు, మంట వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది నొప్పులను తగ్గించే గుణం కలిగి ఉంటుంది. మెదడు ఆరోగ్యం: నల్ల మిరియాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అవి మెదడుకు సంబంధించిన వ్యాధులను నివారించడంలో సహాయం చేస్తాయి. ఈ ప్రయోజనాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే, నల్ల మిరియాలు కేవలం ఒక మసాలా దినుసు కాదు. ఆరోగ్యానికి మంచి ఔషధం అని చెప్పవచ్చు. ప్రతిరోజు ఒక చిటికెడు మిరియాల పొడిని మీ ఆహారంలో చేర్చుకోవడం ఒక ఆరోగ్యకరమైన అలవాటు.

# బ్రేక్‌ఫాస్ట్‌లో బ్రెడ్ తినే అలవాటు ఉందా?




బ్రేక్ ఫాస్ట్.. రోజులో మొదటి భోజనం కాబట్టి వీలైనంత వరకు పోషకాహారం తీసుకోవడానికి ప్రాధన్యత ఇస్తారు. అయితే బ్రేక్ ఫాస్ట్‌లో బ్రెడ్ కూడా తీసుకోవడం చాలా మందికి అలవాటు. నేటి వేగవంతమైన జీవితంలో అధిక మంది బ్రేక్ ఫాస్ట్ గా బ్రెడ్ తినడానికి ఇష్టపడుతున్నారు. రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్ తీసుకునే అలవాటు దాదాపు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఇది రోజులో మొదటి భోజనం కాబట్టి వీలైనంత వరకు పోషకాహారం తీసుకోవడానికి ప్రాధన్యత ఇస్తారు. అయితే బ్రేక్ ఫాస్ట్‌లో బ్రెడ్ కూడా తీసుకోవడం చాలా మందికి అలవాటు. నేటి వేగవంతమైన జీవితంలో అధిక మంది బ్రేక్ ఫాస్ట్ గా బ్రెడ్ తినడానికి ఇష్టపడుతున్నారు. బ్రెడ్ లో అనేక రకాలు ఉన్నాయి. వాటిలో వైట్ బ్రెడ్, బ్రౌన్ బ్రెడ్, మల్టీగ్రెయిన్ బ్రెడ్ ఉన్నాయి. అయితే ఖాళీ కడుపుతో బ్రెడ్ తింటే ఏమి జరుగుతుందో, ఎంత వరకు ప్రయోజనకరంగా ఉంటుందో చాలా మంది ఆలోచించరు. బ్రెడ్.. ముఖ్యంగా వైట్ బ్రెడ్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తుంది. బ్రెడ్ తినడం వల్ల జీవక్రియ ప్రక్రియ మందగిస్తుంది. దీనివల్ల మీ ప్రేగులలో ఆహారం పేరుకుపోతుంది. ఫలితంగా మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. తెల్ల బ్రెడ్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. అంటే బ్రెడ్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు తరచుగా పెరగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక గ్లైసెమిక్ సూచిక త్వరగా ఆకలి వేసేలా చేస్తుంది. ఇది మరింత తినాలనే కోరికను కలిగిస్తుంది. ఇది మీ బరువును ప్రభావితం చేస్తుంది. తెల్ల బ్రెడ్‌లో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో సోడియం అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. బ్రెడ్‌కి బదులుగా అల్పాహారంగా ఓట్స్, గుడ్లు, పండ్లు, కూరగాయలు తినవచ్చు. ఇది మీకు ఫైబర్, ప్రోటీన్, పుష్కలంగా విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది. కడుపు నిండుగానూ ఉంచుతుంది. ముఖ్యంగా బ్రేక్ ఫాస్ట్‌కి తీసుకునే అల్పాహారాన్ని పోషకమైనదిగా, సులభంగా జీర్ణమయ్యేలా చేసుకోవాలి. ఒక వేళ బ్రెడ్ తినవలసి వస్తే, దానిని తక్కువ పరిమాణంలో, వేరే ఏదైనా తిన్న తర్వాత తినడం మంచిది.

# గ్యాస్ సమస్యలు లేకుండా ఉండాలా?



ఉదయం లేవగానే చాలామందికి పొట్ట సంబంధిత సమస్యలు వస్తుంటాయి. కొంతమందికి అల్పాహారం తీసుకున్న తర్వాత గ్యాస్, ఉబ్బరం లాంటి సమస్యలు మొదలవుతాయి. ఇక ఉదయాన్నే ఆఫీసులకు వెళ్లి పనిచేసేవారికి ఇది పెను సమస్యే. అందుకే ఉదయం తినే టిఫిన్ లో ఈ చిన్న మార్పులు చేసుకుంటే మీ పొట్ట ప్రశాంతంగా ఉంటుందట. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథీ దీనికి ఒక సులభమైన పరిష్కారం చెప్పారు. అల్పాహారం రోజులో చాలా ముఖ్యమైన భోజనం. అందుకే, ఉదయం తీసుకునే మొదటి భోజనం పోషకాలతో నిండి ఉండాలి. అది గ్యాస్, ఉబ్బరం లాంటి సమస్యలను కలిగించకూడదు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథీ ఈ సమస్యలు రాకుండా ఉండేందుకు ఐదు అల్పాహార పదార్థాలు సూచించారు. డాక్టర్ సేథీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఐదు ఆహారాలు సులభంగా జీర్ణం అవుతాయి. అవి పేగులకు చాలా మంచివి. ఉదయం అంతా శరీరానికి శక్తి అందిస్తాయి. సవర్‌డఫ్ బ్రెడ్: ఈ బ్రెడ్ పులియబెట్టడం ద్వారా తయారవుతుంది. ఈ ప్రక్రియలో దానిలో ఉన్న సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు విచ్ఛిన్నం అవుతాయి. దానివల్ల ఇది సులభంగా జీర్ణం అవుతుంది. ఉబ్బరం రాకుండా సహాయపడుతుంది. అరటిపండ్లు: పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. శరీరంలో నీరు నిల్వ ఉండకుండా నిరోధిస్తుంది. ఉబ్బరం తగ్గించడానికి సహాయం చేస్తుంది. పెరుగు: ఇందులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన పేగులకు సహాయం చేస్తాయి. గ్యాస్ ఉత్పత్తిని తగ్గించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. పెరుగులో లాక్టోస్ భాగం చాలావరకు జీర్ణమవుతుంది. అవకాడో: అవకాడోలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. అవి సున్నితమైన జీర్ణక్రియకు సహాయపడతాయి. మలబద్ధకం, ఉబ్బరం రాకుండా నివారిస్తాయి. గ్రీన్ టీ: గ్రీన్ టీలోని కేటెచిన్స్ అనే పదార్థాలు మంటను తగ్గించే గుణాలను కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థకు ఉపశమనం ఇస్తాయి. ఉబ్బరాన్ని తగ్గిస్తాయి.

# ఏబీసీ జ్యూస్ రోజూ తాగుతున్నారా..?



పండ్లు, కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయి. ఫ్రూట్ జ్యూస్ లు అందరూ తాగుతారు. కానీ.. వాటికంటే ఏబీసీ జ్యూస్ మరింత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ రోజూ ఏబీసీ జ్యూస్ తాగాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఈ జ్యూస్‌లో శరీరానికి కావాల్సిన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే శరీరం శుభ్రపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. క్యారెట్‌లో ఉండే పొటాషియం, ఫైబర్ కడుపు నిండినట్లు ఉంచుతాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని తగ్గిస్తాయి. ముఖంపై వచ్చే వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీవక్రియను పెంచడానికి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి, మలబద్ధకం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే క్యారెట్లు మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి.

## బిజినెస్ వాయిస్

### 60 కోట్లు దాటిన ఓటీటీ యూజర్లు



దేశంలో ఓటీటీ యూజర్ల సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతోంది. తాజాగా మీడియా కన్సల్టింగ్ సంస్థ ఆర్మ్యాక్స్ ఓటీటీ ఆడియన్స్ రిపోర్ట్–2025 ప్రకారం, దేశంలో ఓవర్–ది–టాప్(ఓటీటీ) వీడియో ప్రేక్షకుల సంఖ్య 60.12 కోట్లకు పెరిగింది. ఇది దేశ జనాభాలో 41.1 శాతానికి సమానం. గతేడాది కంటే 10 శాతం అధికం. అంతేకాకుండా 14.82 కోట్ల మంది వినియోగదారులు యాక్టివ్ పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌లను కొనసాగిస్తున్నారు. టీవీలలో ఓటీటీలను వాడుతున్న వారి సంఖ్య 12.92 కోట్ల మంది ఉండగా, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 87 శాతం పెరిగింది. ముఖ్యంగా ఈ ఏడాది టీవీలలో ఓటీటీలకు కనెక్ట్ అయిన వారి సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది. గతంలో మొబైల్‌లలో ఎక్కువమంది ఓటీటీ యాప్‌లను ఉపయోగించేవారు. ఆ ధోరణి ఇప్పుడు టీవీలలోనూ పెరిగింది. కొత్తగా లాంచ్ అవుతున్న టీవీలలో కస్టమర్లను ఆకట్టుకునేందుకు దాదాపు అన్ని కంపెనీలు ఇన్–బిల్ట్ ఓటీటీ యాప్‌లతో విడుదల చేస్తున్నాయి. ఇదే సమయంలో బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ వినియోగం కూడా పెరుగుతోంది. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ కంటెంట్ చూసే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ కారణంగానే దేశంలో అత్యంత వేగంగా ఓటీటీల వినియోగం పెరుగుతోందని ఆర్మ్యాక్స్ మీడియా ఫౌండర్, సీఈఓ శైలేష్ కపూర్ పేర్కొన్నారు.

### జీఎస్టీ తగ్గింపును వినియోగదారులకు బదలాయిస్తాం




ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డెయిరీ వినియోగదారులను గుడ్‌న్యూస్ ప్రకటించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను తమ పాల, ఆహార ఉత్పత్తులకు అమలు చేశామని, తగ్గిన పన్నుల మేరకు ధరలను సవరించినట్టు మంగళవారం ప్రకటనలో వెల్లడించింది. ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ తగ్గింపును వినియోగదారులకు పూర్తిస్థాయిలో బదలాయిస్తాం. పండుగ సీజన్‌లో చౌకగా తమ ఉత్పత్తులు అందరికీ అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. తగ్గించిన ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని సంస్థ తెలిపింది. జీఎస్టీ రేట్ల మార్పు కారణంగా తమ పాలు, వివిధ రకాల ఉత్పత్తులు ఇప్పుడు జీరో ట్యాక్స్ లేదా 5 శాతం పరిధిలోకి వస్తాయి. పనీర్, వెన్న, జున్ను, నెయ్యి, మిల్క్‌షేక్‌లు, ఐస్ క్రీమ్ లాంటి రోజువారీ ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గాయి. ఉదాహరణకు, 500 గ్రాముల వెన్న ప్యాక్ ఇప్పుడు రూ. 305కి బదులుగా రూ. 285కి లభిస్తుంది. బటర్‌స్కాచ్ కోన్ ఐస్ క్రీమ్ రూ. 35 నుంచి రూ. 30కి తగ్గుతుందని మదర్ డెయిరీ వివరించింది. రోజువారీ పాల ప్యాకెట్ల ధరలు కూడా తగ్గుతాయని మదర్ డెయిరీ తెలిపింది. ఒక లీటరు టోన్డ్ టెట్రా ప్యాక్ పాల ధర రూ.77 నుంచి రూ.75కి తగ్గుతాయి. మిగిలిన వాటిపై కూడా జీఎస్టీ ప్రయోజనాలు అందిస్తామని మదర్ డైరీ పేర్కొంది.

# అదానీ పోర్ట్స్, ఓఎన్‌జీసీని దాటి విలువైన కంపెనీగా ఎటర్నల్




ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో మాతృసంస్థ ఎటర్నల్ కీలక మైలురాయిని చేరుకుంది. మంగళవారం నాటి ర్యాలీ తర్వాత ఎటర్నల్ మార్కెట్ విలువ దాదాపు రూ.3.16 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దిగ్గజ అదానీ పోర్ట్స్, ఓఎన్‌జీసీ, ఆదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా మోటార్స్ లాంటి కంపెనీలను అధిగమించింది. మంగళవారం సాయంత్రం మార్కెట్లు ముగిసే సమయానికి జొమాటో షేర్ ధర 1.19 శాతం పెరిగి రూ. 327.15 వద్ద ఉంది. గత నెలలో ఎటర్నల్ షేరు ధర 2.75 శాతానికి పైగా, గత మూడు నెలల్లో 31 శాతానికి పైగా పెరిగింది. ఈ నెల ప్రారంభంలో దేశీయ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్టు ప్రకటించింది. రానున్న రోజుల్లో షేర్ ధర రూ. 420కి పెరగవచ్చని విశ్లేషించింది. ఇటీవల జొమాటో ఆదాయం వేగంగా పెరుగుతుండటం, క్విక్–కామర్స్ విభాగం బ్లింక్‌ఇట్ నుంచి పెరుగుతున్న రెవెన్యూ ద్వారా ఎటర్నల్ కంపెనీపై ఇన్వెస్టర్లకు విశ్వాసం పెరుగుతోంది. తాజా రూ. 3 లక్షల కోట్ల మార్కెట్ విలువతో ఎటర్నల్ నిఫ్టీ–50లో టాప్–25 జాబితాలో స్థానం దక్కించుకుంది. కంపెనీ మార్కెట్ క్యాప్ అదానీ పోర్ట్స్(రూ. 3.03 లక్షల కోట్లు), ఓఎన్‌జీసీ(రూ. 2.96 లక్షల కోట్లు), భారత్ ఎలక్ట్రానిక్స్(రూ. 2.94 లక్షల కోట్లు), అదానీ ఎంటర్‌ప్రైజెస్(రూ. 2.77 లక్షల కోట్లు), విప్రో( రూ. 2.66 లక్షల కోట్లు), టాటా మోటార్స్( రూ. 2.63 లక్షల కోట్లు), కోల్ ఇండియా(రూ. 2.44 లక్షల కోట్ల) కంటే ఎక్కువగా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా దేశీయ అతిపెద్ద కంపెనీలలో కొన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ (రూ. 19.01 లక్షల కోట్లు), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (రూ. 14.84 లక్షల కోట్లు), భారతీ ఎయిర్‌టెల్ (రూ. 11.06 లక్షల కోట్లు) ఉన్నాయి.

### వాహన ఉత్పత్తిలో తగ్గుదల



వాహనాల ఉత్పత్తిలో తగ్గుదల చోటు చేసుకుంది. ఈ ఏడాది ఆగస్టులో నెలలో ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో 4.1 శాతం తగ్గుదల చోటు చేసుకున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు తయారీదారులు డీలర్లకు పంపిన డెలివరీలు దాదాపు 9 శాతం తగ్గాయి. వాహనాలపై జిఎస్‌టిని తగ్గించనున్నామని కేంద్రం ప్రకటించిన తర్వాత ఒక్కసారిగా అమ్మకాలు తగ్గాయి. ధరల తగ్గింపు ఆశతో వినియోగదారులు కొనుగోలు నిర్ణయాలను వాయిదా వేసుకుంటున్నారని.. దీంతో అనేక డీలర్‌షిప్‌లలో రిటైల్ అమ్మకాలు దెబ్బతిన్నాయని ఆ వర్గాలు తెలిపాయి. దీంతో ఆగస్టు చివరి నాటికి కార్ల ఇన్వెంటరీ నిల్వలు 60 రోజులకు చేరుకున్నాయి. మొత్తం ఛానల్ ఇన్వెంటరీ దాదాపు 6,00,000 యూనిట్లకు చేరింది. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి డెలివరీలు 8 శాతం తగ్గాయి. ఎంఅండ్ఎం 9 శాతం కంటే ఎక్కువ, హ్యుందాయ్ మోటార్ ఇండియా డిస్పాచ్‌లు సుమారు 10 శాతం తగ్గాయి.'గడిచిన ఆగస్టులో ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 8.8 శాతం తగ్గి 3,22,000 యూనిట్లకు చేరాయి. మొత్తం ప్రయాణికుల వాహనాల ఉత్పత్తి 4 శాతం తగ్గి 1,25,000 యూనిట్లకు పరిమితమయ్యాయి." అనిసొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియోమ్) డైరెక్టర్ జనరల్ రాజేష్ మీనన్ పేర్కొన్నారు. ద్వి, త్రిచక్ర వాహన అమ్మకాలు 7.1 శాతం పెరిగి 18.3 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. స్కూటర్ అమ్మకాలు 12.7 శాతం, మోటార్‌సైకిళ్లు 4.3 శాతం చొప్పున పెరిగాయి. సియోమ్ గణాంకాల ప్రకారం.. ఆథర్ డిస్పాచ్‌లు దాదాపు 70 శాతం పెరిగి 22,757 యూనిట్లకు చేరాయి.

## మరో రెండు సార్లు వడ్డీ కోత!




పండుగ సీజన్‌లో మరో రెండు సార్లు వడ్డీ రేట్లలో కోతలు ఉండొచ్చని అంతర్జాతీయ ఏజెన్సీలు అంచనా వేస్తోన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వచ్చే అక్టోబర్, డిసెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. రెండు దఫాల్లో మొత్తంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టొచ్చని విశ్లేషించింది. ఒక వేళ అదే జరిగితే రుణాలు చౌకగా మారనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 4 శాతం కంటే దిగువన నమోదు కావొచ్చని అంచనా వేసింది. ద్రవ్యోల్బణం కట్టడిలోనే ఉన్నందున రానున్న రెండు సమీక్షల్లో వడ్డీ రేట్ల తగ్గింపు ఉండొచ్చని విశ్లేషించింది. మరోవైపు జిఎస్‌టి శ్లాబుల తగ్గింపునతోనూ ధరలు మరింత దిగిరావొచ్చని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. గడిచిన ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో రెపోరేటును 0.25శాతం చొప్పున ఆర్‌బిఐ తగ్గించింది. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేటు 1 శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. మోర్గాన్ స్టాన్లీ అంచనా ప్రకారం రెండు విడతల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గితే.. రెపో రేటు 5 శాతానికి తగ్గనుంది.

# హెచ్‌సీఏ అక్రమాలపై విచారణ కమిటీ వేయండి




2005 నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఉన్నతస్థాయి విచారణ కమిటీ వేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)ని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. గత 90 ఏండ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెటర్లకు తీరని అన్యాయం జరుగుతోందని, గ్రామీణ క్రికెటర్లకు అవకాశాలు కల్పించేందుకు జిల్లాలకు 300 క్రికెట్ క్లబ్‌లకు సభ్యత్వం ఇచ్చేలా హెచ్‌సీఏను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియాకు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ఓ లేఖను ఈమెయిల్ చేశారు. '2005 నుంచి హెచ్‌సీఏలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపించాలి. తెలంగాణలో 31 గ్రామీణ జిల్లాలకు కలిపి 300 క్లబ్‌లకు సభ్యత్వం ఇచ్చేలా హెచ్‌సీఏను ఆదేశించాలి. బీసీసీఐ అందించే నిధుల్లో 50 శాతం గ్రామీణ క్రికెట్ అభివద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. బీసీసీఐ దేశవాళీ టోర్నమెంట్లలో గ్రామీణ క్రికెటర్లు పోటీపడేలా టీడీసీఏకు సహకారం అందించాలి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన హెచ్‌సీఏ ఆఫీస్‌బేరర్లపై జీవితకాల నిషేధం విధించేలా కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని' బీసీసీఐ కార్యదర్శిని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి లేఖలో కోరారు.

## క్రీడా వాయిస్

### టాప్‌లోకి మంధాన
### ఐసిసి వన్డే ర్యాంకింగ్స్ విడుదల



భారత మహిళలజట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లోనూ తన టాప్ ర్యాంక్‌ను తిరిగి నిలబెట్టుకుంది. ఐసిసి విడుదల చేసిన వన్డే బ్యాటర్ల జాబితాలో మంధాన మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం కానున్న మహిళా వన్డే వరల్డ్‌కప్‌కు ముందు భారత క్రికెట్ స్టార్ స్మృతి మంధాన టాప్‌లో నిలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన నెట్ స్కివర్‌ను అధిగమించి ఈ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. దీనితో నెట్ సివర్ రెండో స్థానంలో నిలిచింది. టాప్ 10లో మరే భారత బ్యాటర్ చోటు సంపాదించలేకపోయారు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో 58 పరుగులు చేయగా, ఆమెకు 7 రేటింగ్ పాయింట్స్ లభించాయి. దీంతో మందాన నెట్ స్కివర్ కంటే 4 పాయింట్లు ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే ఇదివరకు 2019లో కూడా మందాన వన్డే క్రికెట్‌లో వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచింది. ప్రీతిక రావల్ ర్యాంకులు మెరుగయ్యాయి. మహిళా వన్డే బౌలర్ల ర్యాంకింగ్‌లో దీప్తి శర్మ ఆమె 3 స్థానాలు పడిపోయి 7వ స్థానంలో నిలిచింది. ఆల్‌రౌండర్ ర్యాంకింగ్‌లో దీప్తి శర్మ నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# హ్యాండ్‌షేక్ వివాదం.. పాక్‌కు గట్టి షాక్ ఇచ్చిన ఐసీసీ



ఆసియా కప్‌లో పాకిస్తాన్ ప్లేయర్లకు భారత ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం వివాదంగా మారింది. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు. అయితే, టీమిండియా క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిందని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నానా రాద్ధాంతం చేస్తోంది. ఈ విషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. టాస్ సమయంలో సూర్యతో కరచాలనం చేయొద్దని పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాకు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ చెప్పాడని, అతన్ని ఆసియా కప్ నుంచి తొలగించాలని ఫిర్యాదు చేసింది. అయితే, పాక్‌ను ఫిర్యాదును ఐసీసీ పట్టించుకోలేదు. పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న డిమాండ్‌ను తిరస్కరించింది. హ్యాండ్‌షేక్ వివాదంలో పైక్రాఫ్ట్ పాత్ర లేదని ఐసీసీ స్పష్టం చేసింది. ఆసియన్ క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధికారులు ఇచ్చిన సమాచారాన్నే పైక్రాఫ్ట్..సల్మాన్ అఘాకు తెలియజేశాడని చెప్పింది. పైక్రాఫ్ట్‌ను తొలగించకపోతే బుధవారం యూఏఈతో జరిగే మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పీసీబీ బెదిరించింది. ఐసీసీ ఇచ్చిన షాక్‌తో పాక్‌కు వెనక్కి తగ్గడం తప్ప మరో మార్గం లేదు. బాయ్‌కాట్ చేస్తే పీసీబీకి భారీ నష్టం తప్పదని సంబంధిత వర్గాలే చెబుతున్నాయి. 'ఆసియా కప్ నుంచి పాక్ వైదొలిగే చాన్స్ లేదు. జై షా నేతృత్వంలోని ఐసీసీ మాపై భారీ ఆంక్షలు విధిస్తుంది. అది మా బోర్డు భరించలేదు. మా అర్థిక పరిస్థితి అంతగా బాగా లేదు.'అని పీసీబీ వర్గాలు పేర్కొన్నాయి. ఏసీసీ వార్షిక ఆదాయం నుంచి పాక్ 15 శాతం పొందుతుంది. ఆ మొత్తం దాదాపు రూ.140 కోట్లు. ఆసియా కప్ నుంచి తప్పుకంటే ఆ మొత్తాన్ని పాక్ కోల్పోనుంది. కాబట్టి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పీసీబీ రూ.140 కోట్లను కోల్పోవడానికి సిద్ధంగా లేదు.



# రూ.100 కోట్ల క్లబ్బులో చేరిన మిరాయ్

హను-మాన్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న తేజ సజ్జ 'మిరాయ్' మూవీతో మరో బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. తేజ ప్రధాన పాత్రలో నటించిన మిరామ్ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. రితికా నాయక్ హీరోయిన్‌గా యాక్ట్ చేయగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్‌నిర్మించిన ఈ మూవీకి హరి గౌర సంగీతం అందించాడు. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. మిరాయ్ రూ.100 కోట్లు కొల్లగొట్టిందంటూ పోస్టర్ రిలీజ్ చేసింది. టికెట్ రేట్లు పెంచకుండానే మిరాయ్ ఈ రేంజ్‌లో వసూళ్లు రాబట్టడం విశేషం! గొప్ప మనసుతో సినిమాకు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు మనోజ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఇది మంచి సినిమా సాధించిన విజయం అని అభివర్ణించాడు.



# హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీకి బాలీవుడ్ బంపర్ ఆఫర్.. రూ.530 కోట్లతో భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అయితే, ఈ వార్తలపై సిడ్నీ స్వీనీ లేదా ఆ నిర్మాణ సంస్థ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాబట్టి, ఇది కేవలం ఊహాగానాలేనా లేక నిజంగానే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.



# ఊహించని సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ'. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో కనిపించనుండగా..పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన ప్రియాంక మోహన్ ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది."పవన్ కళ్యాణ్ గారు చాలా కష్టపడతారు. ఆయన ఒక రోజు ముందుగానే ఆ సన్నివేశానికి సిద్ధమై, దర్శకుడు, నటులను కలిసి, దానిని మరింత మెరుగుపరిచేందుకు చర్చిస్తారు. పలు సన్నివేశాలను మరింత అందంగా తీర్చిదిద్దారు. నేను 'సువ్వి సువ్వి' పాటలో మాత్రమే ఉన్నాను. సినిమాలో నాకు వేరే పాటలు లేవు. ఎందుకంటే 'ఓజీ' మొత్తం యాక్షన్ సీన్స్‌తో నిండి ఉంది. నేను ఈ సినిమా చూడలేదు. నాకు మొదటి రోజే పవన్ కళ్యాణ్ గారి అభిమానులతో చూడటం ఇష్టం. ఎవరో అన్నారు, సంధ్యా థియేటర్‌లో బాగుంటుందని వీలైతే ఈ స్క్రీన్‌లో మూవీ చూడాలని అనుకుంటున్నాను. అలాగే నాకు ఇమ్రాన్ హష్మీ గారితో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. దాని గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. ఆ సర్ప్రైజ్ సెప్టెంబర్ 25న థియేటర్లలో చూడండి. చివరగా నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.. గత కొద్ది కాలంగా కొందరు డబ్బులిచ్చి మరీ నాపై ట్రోల్స్ చేపిస్తున్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో నెగెటివిటీని ప్రచారం చేస్తున్నారు.

# 'ఈగల్-2' ఉందంటున్న నిర్మాత



ఒక ఫ్లాప్ సినిమాకు ఎవ్వరైనా సీక్వెల్ తీయాలని అనుకుంటారా? రెండు భాగాలుగా తీయాలనుకున్న సినిమాకు కొంత షూటింగ్ చేసి ఉంటే ఆలోచిస్తారేమో కానీ.. అలా కాని పక్షంలో అయితే మాత్రం సీక్వెల్ చర్చే ఉండదు. కానీ పీపుల్ మీడియా అధినేత టి.జి.విశ్వప్రసాద్ మాత్రం తన బేనర్లో వచ్చిన ఒక ఫ్లాప్ చిత్రానికి సీక్వెల్ చేయాలనుకుంటున్నారు. ఆ చిత్రమే.. ఈగల్. రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఈ చిత్రం గత ఏడాది ఫిబ్రవరిలో భారీ అంచనాల మధ్య రిలీజై నిరాశపరిచింది.ప్రోమోలు చూసి ఏదో ఊహించుకున్న ప్రేక్షకులకు ఈ సినిమా పెద్ద షాకే ఇచ్చింది. వీకెండ్లో కూడా సరిగా నిలబడలేకపోయిన ఈ చిత్రం.. తర్వాత పూర్తిగా చల్లబడిపోయింది. ఐతే సినిమా సరిగా ఆడకపోయి ఉండొచ్చు కానీ.. కంటెంట్ పరంగా ఇది తీసి పడేసే సినిమా కాదని అంటున్నారు విశ్వప్రసాద్. ఈగల్-2 తీయడంపై సీరియస్‌గానే ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్తీక్ ఈ సినిమాను బాగానే తీసినా.. పొజిషనింగ్ సరిగా లేదని.. స్క్రీన్ ప్లేలో కొంచెం మార్పులు ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈగల్ క్లైమాక్స్ వన్ ఆఫ్ ద బెస్ట్ అని.. ఆ విషయంలో రెండో మాట లేదని ఆయనన్నారు. అందుకే సీక్వెల్ తీయడం గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. థియేటర్లలో ఈ సినిమా ఉన్నంతలో బాగానే ఆడిందని.. అమ్మిన రేట్లతో పోలిస్తే నాలుగైదు కోట్ల నష్టమే వచ్చిందని ఆయన చెప్పారు.

# 'ప్రేమకు నమస్కారం' అంటున్న షణ్ముఖ్ జస్వంత్..




యూఇన్‌ఫ్లూయెన్సర్‌గా యూట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టించిన వారు ఇప్పుడు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తూ.. సక్సెస్ అందుకుంటున్నారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో మరో ఇన్‌ఫ్లూయెన్సర్ జాయిన్ అయ్యాడు. యూబ్యూడ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ కొత్త మూవీని ప్రకటించాడు. ఈ చిత్రానికి వి. భీమ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. 'ప్రేమకు నమస్కారం' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివాజీ, భూమిక కీలకపాత్రల్లో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్ని ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా షణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగిరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి. టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో.. సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ యూత్‌ను ఆకట్టుకుంటుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com